

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 9, జనవరి 2025 | 16 పేజీలు


ప్రభుత్వ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు

## ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి..



16లో.. కలెక్టర్ ప్రావీణ్య

# ఏకశీలకు పర్మిషన్ ఒక్కటే... నడుస్తున్నవి మూడు కాలేజీలు..

ఏకశీల నం. సి.సి 38313...



2 లో..

- నడుస్తున్నవి మూడు కాలేజీలు..
- మహిళ కాలేజీ ఒక్కటి..
- బాయ్స్ కళాశాల ...
- ఐఐటి ,మెడికల్ కళాశాల..
- ఏం ఈ సి గ్రూప్‌కు పర్మిషన్ లేనే లేదు...
- మూడు బ్లాక్ లో చదివేది ఎందరో?

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఏకశిలా విద్యా సంస్థలు నడుస్తున్న విషయం జిల్లాలో అందరికీ తెలిసిందే. ఇటీవల జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఒక్కసారి ఈ విద్యా సంస్థలు చర్చనీయాంశం అయ్యింది.హన్మకొండ జిల్లా కేంద్రంలో హనుమాన్ నగర్ , కె యు సి రోడ్ లో ఇంటి నంబర్.314698 లో ఆర్ సి నంబర్ 20024/38313/సి 21 1/19881989.28.05.2024 నంబర్ గల ఉత్తర్వులతో ఏకశిలా జూనియర్ కళాశాల నడుస్తున్నది. కాలేజీ కోడ్ సి సి 38313 ఉన్న ఈ సంస్థకు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంపీసీ.తెలుగు ఇంగ్లీష్ మీడియం కలిపి 88 సీట్లు, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం కు గాను.మరో 88 సీట్లు, బైపిసి కి తెలుగు, ఇంగ్లీష్ కు గాను 88 సీట్లు, సీఈసీ కి గాను రెండు లాంగ్వేజ్ కు 88 సీట్లు మంజూరు చేసింది.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనీఖీ చేసారు. తనీఖీ లోభాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు నర్సంపేట పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు. రోజు వారి కేసులతో పాటు గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును ...



16లో..

# సౌర శక్తి విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు భూములను గుర్తించాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డిఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డిఆర్డీఏ అధికారు లు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున 17వ తేది వరకు పూర్తి నివేదికలు అందచేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు.



16లో..

# సోలార్ పవర్‌ప్లాంట్‌కు ఖాళీ స్థలాలను గుర్తించాలి

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో సోలార్ పవర్‌ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్‌షాపులు తదితర అంశాలపై బుధవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..



16లో..

# ఏకశిలకు పర్మిషన్ ఒక్కటే... నడుస్తున్నవి మూడు కాలేజీలు..

మొదటిపేజీ తరువాయి

అన్ని గ్రూప్ లకు కలిపి 352 సీట్లు మంజూరు చేసింది. అస్సలు ఏం ఈ సి గ్రూప్ అనేదే లేదు. కానీ కాలేజీ యాజమాన్యం ఏం ఈ సి గ్రూప్ అడ్మిషన్స్ తీసుకున్నట్టు సమాచారం. ..యదేచ్ఛగా మూడు బ్లాక్ లో కాలేజీ నిర్వహణ.. అధికారులకు కళ్ళు గప్పి కాలేజీ క్లాస్ లు నడిపిస్తున్నా? మామూలు ఇచ్చి నడిపిస్తున్న రా అనే అనుమానాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం కాలేజీ యాజమాన్యం ఎన్ ఓ సి తీసుకోవలసి ఉంటుంది. ప్రతి బ్లాక్ కు ఒక్కటే కాలేజీ కోడ్ వేసి క్లాస్ లు నడిపిస్తున్నారు. మరి అధికారులు ఏ బ్లాక్ తనిఖీలు చేశారో? ఏకశిలా మాదిరిగా నగరం లో ఇంకా ఎన్నో... హన్మకొండ జిల్లా కేంద్రంలో ఒక్కటే పర్మిషన్ తీసుకుని ఇష్టాను సారం కాలేజీ లు నడిపిస్తున్నారు.అడిగే నాథుడే లేడు. డి ఐ ఈ వో మాత్రం చోద్యం చూస్తూ ఊరుకోవడం గమనార్హం.విద్యార్థుల ప్రాణాలు పోయిన అధికారుల్లో చలనం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతి లేని కాలేజీ లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకుంటేనే నగరం లో మరో విద్యార్థి చావును అపగలుగుతాం.









## ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కాటారం, జనవరి 8, ప్రభాతవార్త

మండలంలోని చింతకాని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల నియామకం చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్నటువంటి లీవ్ సిలిండర్, జీపిఎఫ్ పార్ట్ ఫైనల్ తదితర బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. బకాయి పడినటువంటి డిఏలను, పిఆర్సీలను వెంటనే అమలు చేయాలని, 317జీఓలో స్థానికతను కోల్పోయినటువంటి ఉపాధ్యాయులకు తమ సొంత జిల్లాల్లో బదిలీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 317సీఓపై పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిష్కరించాలని, విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ 15%నిధులను కేటాయించి ప్రభుత్వ పాఠశాలల భౌతికవనరులను మెరుగుపరిచి సర్వీసు పర్సన్‌లను నియమించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలన్నారు. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇంటర్నేషనల్ పాఠశాలలకు అదే స్థాయిలో అభివృద్ధి పరచి ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేసి నిధులను సమకూర్చాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోత్ సేవనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతి రావు, జిల్లా ఉపాధ్యక్షులు గండు రాజబాబు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శారద, రవీందర్, జయరాజ్, రాజారాం, హరిక, రమేష్, సురేష్, రాజు, స్వరూపలు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్‌బాబు భరోసా..

రూ.2లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించిన శ్రీధర్‌బాబు

మహాముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త



పేద ప్రజలకు, అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తూ వారి భరోసాను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కల్పిస్తున్నారు. బుధ శారం సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జర్పుల పెంగ్ల బాయికి రూ.2,50,00/- ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. పెగడపల్లి గ్రామానికి చెందిన జర్పుల పెంగ్ల బాయికి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన(2,50,000/- ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీధర్‌బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ.2లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు బుధవారం వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి పౌరుడు నాగ్రామం నాబాధ్యత నినాదంతో పనిచేయాలి..

నీతి అయోగ్ ప్రతినిధి సారా కోస్తా, స్వయం కృషి ఫౌండర్ కొట్టె సతీష్




కాటారం, జనవరి 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం నీతి అయోగ్ టీం మరియు స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన నాగ్రామం, నాబాధ్యత అనే కార్యక్రమం గూర్చి జరిగిన సమావేశంలో ఫౌండర్ కొట్టె సతీష్, నీతి అయోగ్ పిరమిల్ ఫౌండేషన్ భూపాలపల్లి ప్రతినిధులు సారా కోస్తా ఆధ్వర్యంలో వక్తలు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువతీ యువకుల సహాయంతో మీమీ గ్రామ పంచాయతీలో మౌళిక సదుపాయాలు, ప్రజల జీవన విధానము, విద్యా, వైద్య వరముగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గ్రామీణ ప్రాంతంలో నివాసం ఉంటున్నా యువతీ యువకులతోని సాధ్యం అవుతుందని, దీనికి అందరు ముందుకు రావాలని, ఈసమావేశానికి హజరైన యువకులు అందరూ కూడా మీ ప్రాంతంలోని ప్రజలను మోటిఅవేట్ చేసే ప్రయత్నం చేసి వారి వారి బాగోగుల గూర్చి మరియు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పిరమిల్-నీతి అయోగ్ ప్రతినిధి బృందం సభ్యులు తిరుమల్, బాకీయమన్, భానుప్రకాష్ మరియు స్వయం కృషి సభ్యులు సుమన్, సాయితేజ, హైమద్, బబ్లు, వినయ్ రావు, బాలరాజ్, సాయి, రవి, శేఖర్, ప్రశాంత్, అంకుష్, ఆరిఫ్‌లు పాల్గొన్నారు.

# మహిళా దొంగల ముఠా అరెస్ట్

17 1/2 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.



తహసన్ పర్తి, డిసెంబర్ 8, ప్రభాతవార్త.

తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేసే మహిళా దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు హనుమకొండ ఏసీపీ కె. దేవేందర్ రెడ్డి కేయూసి పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒక అత్త ఇద్దరు కోడలు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నట్లు విజయనగర్ కాలనీ, గోపాల్పూర్ భీమారం ఏరియాలలో ఇనుప సామాన్లు ఏరుకుంటూ ఇంటికి తాళం వేసిన ఇళ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి బంగారు ఆభరణాలు నగదును దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇనుప సామాన్లు ఏరుకొని జీవనం సాగిస్తూ వచ్చే డబ్బులు తమ కుటుంబ పోషణకు జల్సాలకు సరిపోకపోవడంతో అత్త కడమంచి లచ్చమ్మ, తన ఇద్దరు కోడళ్ళు తూర్పాటి రాజీ మేరీ, పర్వతం కనక లక్ష్మీ లతో కలిసి ప్లాను ప్రకారం ఒక ముఠాగా ఏర్పడి తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించి తాళాలు పగలగొట్టి ఇద్దరి కోడళ్లను ఇంట్లోకి పంపించి లచ్చమ్మ కాపలాగా ఉంటూ దొంగతనాలు చేస్తూ దోచుకున్న సొమ్ముతో జల్సాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో గత నెల 31వ తేదీన విజయనగర్ కాలనీలో సయ్యద్ అసిఫ్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లగా అత్త కోడళ్ళు తాళం పగలగొట్టి 17 1/2 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకు వెళ్లగా వెంటనే స్పందించిన కేయూసి ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ పి బాలాజీ వరప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి సిసి టీవీ ఫుటేజ్ ల ద్వారా లోకల్ ఇంటలిజెన్స్ ద్వారా పై నేరస్తులను గుర్తించి భీమారం జంక్షన్ వద్ద అరెస్టు చేసి ఒక నక్లెస్,నాలుగు గాజులు,మూడు రింగులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా సంక్రాంతి సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి ఊళ్ళకు వెళ్లేటప్పుడు పక్క ఇల్లు వారికి గాని లోకల్ పోలీసులకు గాని తెలపాలని ఇళ్లకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఏసీపి సూచించారు. ఈ కేసు చేదించిన కే యూ సి ఇన్స్పెక్టర్ రవికుమార్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఎస్సైలు బి.రవీందర్, పి.శ్రీకాంత్, ఏ ఏ ఓ సల్మాన్ పాషా, కేయూ క్రైమ్ సిబ్బంది జి.నర్సింగరావు,పాషా,పి.రవి ప్రసాద్ రెడ్డి,జితేందర్, సిసిఎస్ సిబ్బంది ఏఎస్ఐ శివకుమార్, హెచ్ సి నసీమ్, అహ్మద్, కానిస్టేబుల్ మధుకర్, చంద్రశేఖర్, రాములు,వెంకన్న లను హనుమకొండ ఏసీపి అభినందించారు.

# మెడికల్ షాపుపై దాడులు నిర్వహించిన డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

ప్రభుత్వం నిషేదించిన మందును విక్రయిస్తున్నట్లుగా సమాచారం రావడంతో డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, ఔషద నియంత్రణ అధికారులు బుధవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలోని గుడ్ హెల్త్ మందుల షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం నిషేధించిన మత్తు కలిగించే టాబ్లెట్లను వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యువతకు విక్రయిస్తున్నట్లుగా అధికారులకు నిర్ధారణ రావడంతో పాటు సదరు మందుల షాపు నుండి నిషేధిత టాబ్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని. మందుల షాపు యజమానిని అధికారులు అదుపులోకి తదుపరి దర్యాప్తు కోసం నిందితుడిని ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించడమైంది. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్.ఐ శివ కేశవులు,వరంగల్ డ్రగ్ కంట్రోల్ ఇన్స్ స్పెక్టర్ అరవింద్ కుమార్, ఆర్. ఎస్. ఐ పూర్ణ తో పాటు డ్రగ్స్ కంట్రోల్ పోలీసులు , డ్రగ్ కంట్రోల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఓపెన్ కాస్ట్ 3 ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ అన్వర్ మృతి

## అన్వర్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబం

## ప్రభుత్వం,సింగరేణి ఆదుకోవాలని సహచర డ్రైవర్ల విజ్ఞప్తి

*గణపురం జనవరి 8 ప్రభాతవార్త*

మండలంలోని ఓపెన్ కాస్ట్ 3 గనిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లారీ డ్రైవర్ ఎండి అన్వర్ (42) హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున 2 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 2 రాత్రి 10 అనంతరం ఓసి త్రీ ప్రాజెక్టులో మట్టిలోడు అన్ లోడ్ చేసి క్వారీలోకి వెళుతున్న లారీ టిప్పర్ పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వోల్వో టిప్పర్ ను వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ ఎండి అన్వర్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం మొదట స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. గత వారం రోజులుగా అన్వర్ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతునికి భార్య, యాకూబి, కుమారులు ఆసిఫ్ రియాన్ లు ఉన్నారు. అన్వర్ మృతితో ఆ పేద కుటుంబం రోడ్డున పడింది. సింగరేణి సంస్థ



తగిన ఆర్థిక సహాయం చేసి బాధిత కుటుంబానికి అదుకోవాలని గ్రామస్థులు, సహచర డ్రైవర్లు కోరుతున్నారు. అన్వర్ కుటుంబానికి అండగా ఉంటాం మాజీ ఎంపీటీసీ షమా పాషా ఓసి త్రీలో లారీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ హైదరాబాదులో మృతి చెందిన అన్వర్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎంపీటీసీ షమా పాషా అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ ప్రమాదంలో అకాల మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉండి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# 24గంటల్లో దొంగతనాన్ని చేదించిన మహబూబాబాద్ పోలీసులు

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలంలో దొంగతనానికి సంబంధించిన కేసును పిర్యాదు చేసిన 24గంటల్లోనే చేదించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ ఈ నెల 7మంగళవారం రోజున నర్సింహులపేటకు చెందిన ఎరనాగి సీతారాములు తన ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు పిర్యాదు చేయగా కేసు విచారిస్తున్న క్రమంలో కోటగిరి రవి అనే వ్యక్తిపై అనుమానం రాగ అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం



ఒప్పుకున్నట్లు తెలిపారు. అతను ఆర్థిక సమ్యలతో ఇబ్బందులు పడుతూ ఎలాగైన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఈ నెల 6న మధ్యాహ్నం సమయంలో సీతారాములు ఇంట్లో లేని సమయంలో అతని ఇంటికి వెళ్లి డోర్‌కు తాళం వేయకుండా ఉండడంతో లోపలికి వెళ్లగా లోపల డోర్ తాళం వేసి ఉండడంతో తాను తెచ్చుకున్న రాడ్డుతో డోర్ ఓపెన్ చేసి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లి తన పొలం వద్ద ఉన్న గదిలో దాచి ఉంచి తిరిగి ఇంటికి వచ్చాడు. సీతరాములు కొడుకు, కోడలు ఉదయం ఉద్యోగానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి బంగారు ఆభరణాలు లేకపోవడాన్ని గమనించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు 24గంటల్లోనే నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 14లక్షలు విలువ చేసే 28తులాల బంగారం, 3.60లక్షల విలువ చేసే సుమారు 4.5కేజిల వెండిని అతని నుండి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.8,90,000నగదును కూడా స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ హత్తిరామ్, మరిపెడ సిఐ, నర్సింహులపేట ఎస్సై, సిసిఎస్ ఎస్సై తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

# రామాలయానికి ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహం బహుకరణ

*బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రం సమీపంలో ఉన్న జగ్గుతండా అంజన్నస్వామి, వీరన్నస్వామి తదితర స్వాముల ఆద్వర్యంలో రామాలయానికి పంచలోహ ఆంజనేయ విగ్రహాన్ని బుధవారం అర్చకులు సుదర్శనశాస్త్రీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి భక్తులకు ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్, పెద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితుల పదోన్నతులకు కృషిచేస్తాం

*మహబూబాబాద్ రూరల్,జనవరి8,ప్రభాతవార్త:*




భాషా పండితుల పదోన్నతులకు కృషిచేస్తామని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర సహాధ్యక్షులు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాడిశెట్టి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1/2005 యాక్ట్‌ను రద్దు చేయించి నోషనల్ సర్వీస్ తెస్తామన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు వచ్చేలా కృషిచేస్తామన్నారు. హిందీ విద్యార్హతలతోనే నియామకాలకు కృషిచేస్తామన్నారు. జీవో 317, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేసేలా చూస్తామన్నారు. ఉమ్మడి జిల్లా బాధ్యలు లక్ష్మినారాయణ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్స్ భాషలు, భాషా పండితుల సంఘం ఉన్నతికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిక్కి దామోదర్, హైమావతి, అశోక్, మంజులాల్, వీరభద్రం, దుర్గయ్య, శ్రీధర్, రంజాన్‌అలీ, మహేశ్వరి, బలరాం, నగేష్, నాగమణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం పట్ల ఆసక్తి చూపాలి

## -తహాశీల్దారు సైదులు

*మరిపెడ,జనవరి8,ప్రభాతవార్త:*

విద్యార్థిని విద్యార్థులు ప్రజాస్వామ్యం పట్ల ఆసక్తి చూపి జీవితంలో మంచి పేరు సంపాదించి అందరికి ఆదర్శంగా నిలువాలని మరిపెడ తహాశీల్దారు దొడ్డారపు సైదులు విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని వీరారం గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయురాలు లక్ష్మి నిర్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడుతూ మోడల్ గ్రామసభల ద్వారా విద్యార్థిని విద్యార్థుల్లో స్థానిక పరిపాలన పట్ల అవగాహన కలుగుతుందన్నారు. అభ్యసన పట్ల ఆసక్తి పెంచే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో, ప్రజాస్వామ్యం పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా నవీన్, ఉపసర్పంచ్‌గా హేమంత్, కార్యదర్శిగా శ్రీకాంత్, మండల స్థాయి అధికారులకు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం మధు, జానకి, మర్రెడ్డి, వెంకటయ్య, అనిల్‌కుమార్, వెంకన్న, మధుబాబు, రవీందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# 10న గంధంపల్లిలో మెగా హెల్త్‌క్యాంప్

*బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ సారథ్యంలో ఈ నెల 10న వెనిగళ్ల జగ్గయ్య ఫంక్షన్‌హాల్లో మైత్రి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించనున్నారు. ఈ హెల్త్ క్యాంపుకు ఆర్థోపెడిక్, న్యూరో, గైనిక్, కార్డియాలజిస్ట్, జనరల్ ఫిజిషియన్, యూరాలజిస్టు, నెప్రాలజిస్ట్‌లకు సంబందించిన ప్రత్యేక నిపుణులు హాజరవుతున్నారు. గంధంపల్లి, కొత్తపేట ఉమ్మడి గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*మరిపెడ,జనవరి8,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని సీతరాంపురం పాఠశాలలో టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల లాగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వాలు వివక్షత చూపరాదన్నారు. ఇటీవల ప్రకటించిన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల మెనూను గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటున్న విద్యార్థులకు వర్తింపజేయాలన్నారు. అలాంటప్పుడే విద్యార్థులకు సమన్యాయం జరుగుతుందన్నారు. పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్రాం, నర్సయ్య, ఎన్.పవన్‌కుమార్, హఫిజర్, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ

*బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి సి.హెచ్ మదార్‌గౌడ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా లెక్లరర్‌ల 90రోజుల ప్రణాళిక, లెక్చరర్స్ డైరీ, ఆఫీస్ రికార్డ్సు, విద్యార్థుల హాజరుశాతం, ల్యాబ్‌ను, ఇతర రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కళాశాలకు హాజరుకావాలన్నారు. ఈ విద్యాసంవత్సరం కళాశాలలో వందశాతం ఫలితాలు వచ్చేలా లెక్చరర్స్ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కుమారస్వామి, గిరి, సంతోష్, బాబులాల్, రాజు, వెంకటలక్ష్మి, మౌలిక, సుస్మిత, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## -మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్

*బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. ఇటీవల కొత్తపేటలో మరణించిన మాజీ సర్పంచ్ ఇర్ప మమత మామ, గురిమెళ్ల గ్రామంలో మరణించిన ఉకే నరేష్ కుటుంబ సభ్యులను బుధవారం ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో అనేక హామిలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, గంగుల సత్యనారాయణ, నీలారపు సంపత్, మురళీకృష్ణ, ఐలయ్య, శరత్, శ్రీను,భద్రయ్య, రాము, వికాస్, రామారావు, పటేల్, బ్రహ్మయ్య, మునేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## గురుకులాల్లో ప్రవేశాల కొరకు విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కొరకు ఆన్లైన్ లో విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రభుత్వ గురుకులాల్లో మెరుగైన విద్యాబ్యాసంతో పాటు ప్రభుత్వం మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఇటీవలే ప్రభుత్వం డైట్, మెస్ ఛార్జీ లు పెంచినట్లు తెలిపారు. ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. 202526 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకులాల్లో విద్యాబ్యాసం చేయదలచిన విద్యార్థిని, విద్యార్థులు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణల నెంబర్లుతో పాటు ఆధార్ నెంబరు, జనన దృవీకరణ పత్రంతో పాస్ పాటు ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాలు సత్వర జారీ కోసం కలెక్టరేట్ లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని ఏదేని సహాయతకు జిల్లా బిసి సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, రూము నంబర్ ఎఫ్ 5 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. 2025 26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతిలో ఖాళీల ప్రవేశాల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు లోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం, పరిగిలోని గిరిజన ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాలకు ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇట్టి ప్రవేశాలపై విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు తెలియచేసి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ప్రభుత్వ గురుకులాల్లో చేరండి .... విద్యావంతులై విజేతలుగా నిలవండి అను కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, డిసిఓ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రెస్స డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*



ట్రెస్స సారధ్యములో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా బుధవారం ట్రెస్స డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ పి. అశోక్ కుమార్ , కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి మంగీలాల్ ,కలెక్టరేట్ ఏవో ఖాజా మొయినొద్దీన్, ట్రెస్స జిల్లా అధ్యక్షులు మార్క రామ్మోహన్ , ప్రధాన కార్యదర్శి మహ్మద్ రజాక్, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు , నాయబ్ తహసీల్దార్ లు ,మండల గిర్ధవర్లు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, ఆఫీస్ సబార్డినేట్స్ పాల్గొన్నారు.

## సౌర శక్తి విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు భూములను గుర్తించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డిఆర్డీఏ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డిఆర్డీఏ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున 17వ తేది వరకు పూర్తి నివేదికలు అందచేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు సుకుంటున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం ఉందని, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, ఇరిగేషన్ భూములను గుర్తించాలని తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయు ప్రక్రియ పూర్తి చేయాలని డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఎఈలు, డిఆర్డిఏ ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## వాల్వో డ్రైవర్ కుటుంబానికి 35 లక్షల ఎక్స్ గ్రేషియా

*గణపురం జనవరి 8 ప్రభాతవార్త*



సింగరేణి ఏరియాలోని ఓపెన్ క్యాస్ట్ 3 క్వారీలో వోల్వో ట్రక్కులు ఢీ కొట్టిన ఘటనలో వోల్వో డ్రైవర్ అన్వర్ పాషాకు తీవ్ర గాయాల పాలై చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలించిన విషయం తెలిసిందే. అతను చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. ఆ కుటుంబానికి నష్టపరిహారం అందియాలని బాధిత కుటుంబం తరఫున సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ నాయకులు కోలనాగేంద్రబాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సింగరేణి అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి 35 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తూ, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించడంతో బుధవారం సాయంత్రం జీఎం కార్యాలయంలో కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ లేబర్, వోల్వో డ్రైవర్స్ యూనియన్ నాయకుల ఎండితోపాటు గణపురం మండల కేంద్రానికి చెందిన నాయకులు జీఎం ,ఓసి త్రీ కాంట్రాక్టర్ తో చర్చలు జరుపగా బాధిత కుటుంబానికి 35 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు హామీ ఇచ్చారని లేబర్ యూనియన్ నాయకులు తెలిపారు.

## ఓసి 3 వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా శ్రీరాముల రవీ

*గణపురం జనవరి 8 ప్రభాతవార్త*



మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్3 వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీరాముల రవీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం వోల్వో డ్రైవర్స్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా.. యూనియన్ సభ్యులుగా బాలకృష్ణ, సురేందర్ ,అశోక్, కనకయ్య ,శంకర్, మోగిలి ,శశి సంపత్ ను ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్షుడు రవీ మాట్లాడుతూ.. సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే వోల్వో డ్రైవర్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## తాడిచర్ల డేంజర్ జోన్ ప్రాంతం మరియు మిగులు భూముల భూసేకరణ చేపట్టాలి

**ఆర్ అండ్ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మల్హర్ రావు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ఉపరితల బొగ్గు గనుల ప్రభావిత ప్రాంతమైన డేంజర్ జోన్ ప్రాంతంలోని ఇండ్లను మరియు మిగులు భూములను సేకరించి భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సత్వరమే అమలు పరచాలని కోరుతూ బుధవారం డా. బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కలిసి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా దుమ్ము ధూళితో ప్రమాదకర పరిస్థితుల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. మండల మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, రాగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

*మల్హర్ రావు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ విద్యార్థినీ విద్యార్థులకు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కేసారపు సురేందర్, ఇందారం రాకేష్, గుగ్గిళ్ళ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖమంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు యూత్ ఐకాన్ గొప్ప మానవతావాది దుద్దిల్ల శ్రీను బాబు యొక్క ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సదానందం, తాడిచర్ల వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చెంద్రయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చెంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందారపు ప్రభాకర్, బూడిద చెంద్రయ్య, బండి రణధీర్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం

### కృషిపరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల జనవరి 8 (ప్రభాత వార్త )*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల మండలంలోని నాగారం, వెల్లంపల్లి, కామారెడ్డి పల్లి గ్రామాలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు.మారుమూల గ్రామాలు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటి అమలుపరుస్తూ పోతున్నామని అన్నారు. రెండు లక్షల లోపు రుణమాఫీ 500 రూపాయలు క్వింటాలకు సన్నధాన్యానికి బోనస్ ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే గ్యాస్ తదితర పథకాలను క్రమ పద్ధతిలో అమరుప రుస్తున్నామని అన్నారు. ముందు ముందు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా పూర్తిస్థాయిలో అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటికి చేరే విధంగా ఎక్కడ తగ్గకుండా సంకల్పంతో పనిచేస్తామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యానికి బోనస్ ఇస్తున్నన్నామన్నారు. మద్దతు ధర ఇవ్వడంలోనూ కాంగ్రెస్ సర్కార్ సఫలమైందని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో రైతు సంక్షేమమే ధ్యేయంగా మరింత పనిచేస్తామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో గుట్టలు చెట్లు, పుట్టలు స్మశానాలకు డబ్బులు ఇచ్చారని విమర్శించారు. వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని రైతుబంధు పేరుతో దుర్వినియోగం చేశారని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిజమైన రైతులకే చెందేలా రూపకల్పన చేశారని, ఈ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తక్కలపల్లి స్వర్ణలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నాయకులు నలుబోలు కిష్టయ్య, కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## నివాసాల చెంత బురద కూపం

### పుష్కరకాలంగా దుర్భర పరిస్థితి పరకాల పురపాలకుల తీరు

*( ప్రభాత వార్త పరకాల )*

పరకాల పొరపాలక సంఘం పరిధిలోని మమతా నగర్ కాలనీలో నివాసాల చెంత పుష్కరకాలంగా బురద కూపం ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల లో ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఉన్నప్పటి నుంచి గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోలేదు. ప్రస్తుతం పురపాలక సంఘంగా ఎదిగినప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదు. పురపాలక సంఘం పరిధిలో ప్రధానంగా 9,10,11 కౌన్సిలర్ వార్డులు లోతట్టు ప్రాంతాలు. మొగుళ్ళపల్లి క్రాస్ రోడ్డు నుంచి ఆర్టీసీ డిపో తూర్పు వైపు గోడ వరకు మాత్రమే మెయిన్ రోడ్డు కిరువైపుల డ్రైనేజీ నిర్మించారు. అలాగే దామెర చెరువు చివరి తూము నాలా నీరు డిపో గోడ పక్కనుంచి పైడి పెల్లి చెరువు దాకా పారేది. ప్రస్తుతం ఆనాలా మాయమై పోయింది. పరకాల హుజూరాబాద్ రహదారి కిరువైపులా నిర్మించాల్సిన డ్రైనేజీ పనులు కొంతమేరకు నిలిపివేశారు. దాంతో వర్షాకాలంలో వరద నీరంతా మమతా నగర్ నివాసాల్లో చేరుతోంది. దాంతో అక్కడ మురికి కూపం నెలవు అయింది. సైడ్ కాలువ, సిసి రోడ్డు మంజూరైయిందని, ఆ సమయంలో ఉన్న కౌన్సిలర్ డ్రైనేజీ పేరా కల్వర్టు నిర్మించారు. సైడ్ కాలువ, సిసి రోడ్డు మరిచారు. తద్వారా బురద కూపం నుంచి ఆ ప్రాంతవాసులు నడవలేని పరిస్థితి. సొంత ఇంటి వారు కూడా హాయ్ ఇండ్ల నుంచి బయటికి వచ్చి అద్దెకు ఉంటున్నారు. ఆ ప్రాంతంలో అద్దెకు ఉన్నవారు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. ఇది మమతానగర్ లో ఉన్న పరిస్థితి. వర్షాకాలంలో ఆ ప్రాంత నివాసులకు వర్షాకాలం మిగిల్చిన ఆనవాళ్ల సాక్షిగా నిలిచి ఉన్నాయి. ఆ ప్రాంతం రెండు వర్షాకాలాల నుంచి దోమలకు నివాసంగా విలసిల్లుతున్నాయి. కాగా వార్డు మెంబర్ హోదా నుంచి కౌన్సిలర్ స్థాయి పదవి ఎదిగినప్పటికీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మమత నగర్ దుస్థితి. ఆ కాలనీలో సరైన డ్రైనేజీ, కనీసం ఫార్మేషన్ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాలతో ఏడు నెలల పాటు నడవలేని పరిస్థితిని నివారించినట్లవుతుందని చెబుతున్నారు. అంతే కాకుండా ఆ ప్రాంతంలో నిత్యం సంచరించే పాములు, తేళ్ల నుంచి రక్షణ లభిస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా భిస్వచ్ఛభారత్‌భి లక్ష్యం



## ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)

### హనుమకొండలో రక్తదాన శిబిరం

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం ) జనవరి 8 :*

ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి చేత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనైనది. కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 72 మంది మరియు కళాశాల అధ్యాపకులు కూడా రక్తదానం చేయడమైనది. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుండి 12:00 వరకు




జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రాజ్ కుమార్ మరియు అ ధ్యా ప కు లు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది

### మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల జనవరి 8 (ప్రభాత వార్త )*

కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని ఇలా అయితే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభ రాష్ట్రంగా కక్ష సాధింపుల రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్రం తయారవుతుందని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అవినీతి జరగలేదని, కేటీఆర్ మొత్తుకుంటున్న, ఎలాగైనా కేటీఆర్ ని జైలుకు పంపాలనే కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఉన్నదని విమర్శించారు. స్వతంత్ర్యులైన ఏసీబీని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లాగే, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కూడా వాడుకుంటున్నారని విమర్శించారు. గతంలో కేటీఆర్ బావ ఇల్లు దావత్ లో, లగచర్ల రైతుల కేసులో, ఇరి కించడానికి ప్రయత్నం చేసినప్పటికీ, రేవంత్ రెడ్డి నవ్వుల పాలు కావడం జరిగిందని ఎద్దేవా చేశారు. ఒక ప్రభుత్వం మంత్రిగా, తీసుకున్న నిర్ణయాలకు కేటీఆర్ ఎలా బాధ్యుడు అవుతాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, వారు చేస్తున్న అవినీతిని, ఎన్నికల ముందు



ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ ఎలాంటి తప్పులు చేయకున్నా అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపాలని చూస్తున్నాడని విమర్శించారు. పార్టీ నాయకులకు కేసులు, జైలు, కొత్తేమి కాదని అన్నారు. రేవంత్ రెడ్డి తతంగాన్ని అంత తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో చిల్లర రాజకీయాలు చేస్తూ, కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని, మళ్లీ కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డికి వచ్చే ప్రభుత్వంలో ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఐఎఎస్, అధికారులను, ఇతర అధికారులపైన, రేవంత్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి జైల్ లో పెడుతుంటే, భవిష్యత్తులో అధికారులు ఎలా పని చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని, పెట్టుబడులు రావడం లేదని, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ఇతర రంగాలు రాష్ట్రంలో కుప్పకూలాయని,దీంతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ప్రారంభం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలన ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు.




## మినీ ట్యాంక్ బండ్ నా...! నిర్మాణాల కోసమా !

### దామెర చెరువు శిఖంలో గృహాలు

*(ప్రభాత వార్త పరకాల )*

పరకాల పట్టణంలోని దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలని సంకల్పించారు. ఆ మేరకు సౌకర్యాలు కల్పన కోసం రూ. 5 కోట్లు కేటాయించారు. ఆ నిధులతో కొంతమేర అభివృద్ధి చేశారు. దామర చెరువు శిఖం చుట్టూ రంగు రోడ్డు వేశారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సంకల్పం పూర్తిగా సఫలం కాలేదు. దామెర చెరువులో



రజకుల కోసం ధోబి ఘాట్ నిర్మించారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధిలో భాగంగా దోబీ ఘాట్ ఔట్ అయిపోయిందని రజకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారికి దోబీ ఘాట్ కోసం సుమారు 6.30 ఎకరాల భూమి కేటాయించి దోబి ఘాట్ నిర్మించారు. బోరు సౌకర్యం కల్పించకపోవడం అది శిథిలమైంది. అయితే దోబీ ఘాట్ ప్రాంతం నుంచి దామరచెరువు శిఖం చుట్టూ రింగ్ రోడ్డు వేశారు. ఆ రింగ్ రోడ్డుకు అవతలి పక్క ఉన్న శిఖంలో అక్రమంగా కబ్జా చేసి దర్జాగా గృహాలు నిర్మించారని ఆరోపణ. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో సాయంత్రం వేళ పిల్లలతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరవచ్చనే కోరిక నిరాశగా మిగిలిపోయింది. మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుతో లైటింగ్, గార్డెన్, పిల్లలకు తేడా స్థలి లాంటి ఆటవిడది ప్రాంతం అవుతుందని ఆశించారు. రూ. కోటి ఖర్చుతో బోటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, అది కూడా మూన్నాళ్ళ ముచ్చటగానే వెళ్లిపోయింది. దీంతో చెరువు ఆకట్టుకు చెందిన పలువురు సదుద్దేశమో? దురుద్దేశమో? గాని దామెర చెరువు మాత్రం మినీ ట్యాంక్ బండ్ పేర కోల్పోయిందని అంటున్నారు.

## పీచర గ్రామంలో బి ఆర్ ఎస్ మీడియా సమావేశం

*వేలేరు జనవరి 8 ప్రభాతవార్త.*

ఈరోజు వేలేరు మండలం పీచర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య పై కామెంట్స్, ప్రజల పక్షాన పోరాడే గొంతును ఆపాయడానికే కేసీఆర్ పై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. అడ్డంగా 50 లక్షల కెమెరాల ముందు దొరికి జైలుకు వెళ్లి వచ్చిన రేవంత్ రెడ్డి ఎలాగైనా కెసిఆర్ ను జైలు వేయాలి అని ప్రయత్నాలు తప్ప ఎక్కడ అవినీతి జరగలేదని చెప్పుకొచ్చారు. కేటీఆర్ అక్రమ కేసులతో బి ఆర్ ఎస్ పార్టీని భయపెట్టాలని అనుకుంటే అది రేవంత్ రెడ్డి మూర్ఖత్వమే ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రం సాధించిన కెసిఆర్ సైనికులం మేము. రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు గురించి ఆలోచించడం మానేసి ఆరు అక్రమ కేసుల గురించి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. హైదరాబాదును విశ్వ నగరంగా ప్రపంచమే అబ్బురపడేలా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్. ప్రజల సమస్యల పైన పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే కేటీఆర్ పై కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఇదే కాకుండా ఫార్ములా ఈ కార్ రేస్ లో అసలు ఎక్కడ అవినీతి జరగలేదని, హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచం కి తెలిసే విధంగా చేసిన నాయకుడు కేటీఆర్ రేవంత్ రెడ్డి ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసిన టిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంటాడుతూనే ఉంటుందని మీడియా సమావేశంలో తెలియజేసినారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






# టిఆర్ఎస్ నాయకుల ఔదార్యం

**రామారావు కుటుంబానికి రూపాయలు 50 వేలు ఆర్థిక సహాయం**

**రామారావు కుటుంబానికి బి ఆర్ ఎస్ అండగా ఉంటుంది**

**టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణ్ బాబు**

**టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్**



**ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :** ములుగు మండలం కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు తక్కళ్ళ పల్లి రామారావు గారు గత నెల 29వ తేదీన గుండె పోటుకు గురై అకస్మాత్తుగా మరణించారు.వీరి కుటుంబానికి జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారి ఆర్థిక సహాయం రూ. 50 వేలు అందించారు. ఈ సందర్భంగా బారాస జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణ రావు మాట్లాడుతూ ..భా రా స పార్టీ కార్యకర్తలను నాయకులను ఎల్లవేళలా కంటికి రెప్పల కపాడుకుంటూ జిల్లా బా రా స పార్టీ అధ్యక్షులు కాకుల మరి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.ఇట్టి ఆర్థిక సహాయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్,మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ గార్లు ఇతర నాయకులతో కలిసి రామారావు గారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ రామారావు గారి దశదిన (పెద్ద కర్మ) కార్యక్రమానికి హాజరైన వారిలో వేల్పురి సత్యనారాయణ రావు, మసిపెల్లి సత్యనారాయణ, దేవర నేని సత్యనారాయణ, వెంకట స్వామి, లింగం పెల్లి సంపత్ రావు,రవీందర్ నాయక్, కవం పెల్లి బాబు,చెన్న విజయ్, అనుముల సురేష్,గడ్డ మీద భాస్కర్, బైకాని ఓదెలు, అంకుస్,దేవేందర్ రావు, రవీందర్ రావు,శ్రీనివాస రావు, అప్పాజీ ఐలయ్య,సలెందర్ రావు, రంజిత్,గణేష్,మహేష్,సమ్మయ,శ్రీను,ప్రకాష్, మల్లయ్య,భిక్షపతి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోనే బిట్స్ ప్రైవేట్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ

*ములుగు జనవరి 8 ప్రభాతవార్త :*

బిట్స్ స్కూలు ములుగు జిల్లా కేంద్రంలో నడుపుతున్న రెండు బ్రాంచీలు కూడా నడిచే ఇంటి నెంబర్లలో కాకుండా వేరే ఇంటి నెంబర్ లో తరగతులు నిర్వహిస్తున్నా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దిలీప్ గారికి వినతి పత్రం అందచేయడం జరిగింది ..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సాదు రాకేష్ డీగొండ భరత్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బిట్స్ రెండు బ్రాంచీలు పర్మిషన్ తీసుకున్న ఇంటి నెంబర్ ఎందుకు కాకుండా వేరే ఇంటి నంబర్ల ఇంటి అందు నిర్వహిస్తున్నారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇంటి నెంబర్ 9371/1 కాగా కానీ స్కూల్ నిర్వహిస్తున్న పర్మిషన్ వచ్చింది హౌస్ నెంబర్ 937 దీన్లో తప్పుడు పాత్రలతో స్కూల్ నిర్వహణ చేస్తున్నారు. అదేవిధంగా 9317/1 నంబర్లో కేవలం 13 రూములు మాత్రమే ఫిజికరిగా ఉన్నవి అయినప్పటికీ నర్సరీ ఎల్కేజీ నుండి టెన్త్ వరకు ఇందులోనే 1200 విద్యార్థులను విద్యను అభ్యర్థిస్తున్నారు. ఇది ఎలా సాధ్యమవుతుంది కనీసం విద్యార్థులు టాయిలెట్స్ టాప్స్ కూడా సరిగ్గా లేవు ఇంతమంది విద్యార్థులు తక్కువ రూములు ఎలా చదవగలం కావున బిట్స్ స్కూల్ పై చర్యలు తీసుకోగలరని అదేవిధంగా అదేవిధంగా స్కూల్ పైకి సేఫ్టీ లేదు ట్రైనింగ్ టీచర్స్ లేరు సానిటేషన్ సరిగ్గా లేదు గేటు సరిగ్గా బిట్స్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోరె లక్ష్మణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దోపిడి పార్టీల చెర నుండి ప్రజలు విముక్తి చెందాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశి వివిధ పార్టీల నుండి సిపిఎం లో చేరిక....**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** బడా పెట్టుబడుదారులు భూస్వాముల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల చెర నుండి ప్రజలు విముక్తి చెందాలని సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై బుస్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలిపాక మహేందర్ ఆధ్వర్యంలో బుస్సాపూర్ గ్రామ నాయకులు కురసం ముత్తయ్య, మంద అశోక్, బుద్దుల పైడి ,దేవేందర్ ,వెంకటేష్ ,లావణ్య, 10 కుటుంబాలు సిపిఎం పార్టీ లో చేరాయి. వారికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాంబశివ ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ బుస్సాపూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ఇంటి స్థలాల కోసం, పోడు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. బుస్సాపూర్ లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు బూర్జువా భూస్వామ్య పార్టీలకు తొత్తులుగా మారి ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఈ పార్టీలన్నీ ప్రజావంచన పార్టీలేనని అన్నారు. అటువంటి పార్టీలను ప్రజలు వీడి ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న ఎర్రజెండా పార్టీ సిపిఎం పార్టీలో చేరి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగి రెడ్డి, గొంది రాజేష్, మండల కమిటీ సభ్యుడు అంబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

*తాడ్వాయి(ప్రభాతవార్త(08జనవరి)*

అబద్ధాల కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ములుగు జడ్పీ మాజీ చైర్పర్సన్ బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు .తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో తాడ్వాయి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలను ఇస్తామని ప్రజలను మోసం చేశారన్నారు పాలన చేతకాని రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు .ప్రజలను ప్రతి పథకానికి దరఖాస్తులు ఇవ్వాలని నిత్యం అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమయత్తం కావాలని కోరారు ములుగు జిల్లాలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు కార్యక్రమంలో బడే నాగజ్యోతి తో పాటు తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు కాక లింగన్న, రేగ నరసయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు, సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు చి దం బాబురావు మేడారం, గొంది శ్రీధర్ ఊరటం, సిద్దబోయిన శివరాజు నార్లాపూర్, ఒకే మోహన్ రావు బంధాల, తదితరులు పాల్గొన్నారు.



# ప్రసాద్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

*ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :*



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా (ట్రెసా) డైరీ మరియు క్యాలెండర్ జిల్లా కలెక్టర్ ములుగు, అదనపు కలెక్టర్ ములుగు గార్లతో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో ములుగు తహశీల్దార్ విజయ్ భాస్కర్, ట్రెసా అధ్యక్షులు రాజ్ ప్రకాశ్, ప్రసాద్, అనిల్, శ్రీకాంత్, యుగెందర్ రెడ్డి, లాల్ మహ్మద్, కలెక్టర్ కార్యాలయం ఎ.ఓ. రాజ్ కుమార్ , మహేష్ బాబు పాల్గొన్నారు.

# నేడుపసర లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

పసర సబ్ స్టేషన్ 33 కెవి ఫీడర్ మరమ్మతులలో భాగంగా 11 కెవి మేడారం జాతర కొరకు టప్ప మంచ, ప్రాజెక్టునగర్, గ్రామాలలో విద్యుత్ లైన్ తీగల కింద చెట్లు తొలగింపు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి రెండు గంటల వరకు పసర సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని, పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి సాయం

**రైస్ మిల్లు యజమాని సమ్మిరెడ్డి దాతృత్వం**

*ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :*



మృతురాలి కుటుంబానికి సాయం అందించిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నాడు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవలే మరణించారు. శ్రీ వెంకటసాయి రైస్ మిల్లు యజమాని, ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీ వెంకటసాయి రైస్ మిల్లు సూపర్వైజర్ మహేష్ వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులకు క్వింటన్ 100కేజీల బియ్యం అందించారు, మహేష్ వెంట శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

*కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త*

ప్రభుత్వ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ను వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు గుండు సురేందర్ డిమాండ్ చేసారు. ఈమేరకు ఎంపిడిఓకు బుధవారం వినతిపత్రం అంద జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన తక్కువ సమయంలోనే సర్వేను విజయవంతంగా పూర్తి చేసి కూడా రెమ్యునరేషన్ కోసం ఎదురుచూడాల్సి వస్తున్నదన్నారు. సిసిఎల్ మంజూరు చేయించుకోవడానికి అవసరమైన డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయడంలో కూడా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. రెమ్యునరేషన్ కొరకు ప్రభుత్వం నెల రోజుల క్రితమే నిధులు విడుదల చేసినప్పటికీ వాటిని సర్వే చేసిన వారికి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే రెమ్యునరేషన్ చెల్లింపు చేయడంతో పాటు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులునరసింహరాజు,వీసంనర్సయ్య,రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకంపై రైతులకు అవగాహన కల్పించాలి

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి. చిత్ర మిశ్రా.





**ఏటూరునాగారం రూరల్, జనవరి 08(ప్రభాతవార్త).** ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం ఆదేశానుసారం, డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ యొక్క సమావేశంలో 4 ఎకరాలు కలిగి ఆర్ఓఎఫ్ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలియజేశారు. ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వ హించడం జరుగుతుంది. ఈ పథకం కు ఆసక్తి కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఏటూరునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పోచం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ, రాజ్ కుమార్ ఏవో ఐటీడీఏ, క్షేత్రయ్య ఏటిడిఓ భూపాలపల్లి, జగదీశ్వర్ తహసీల్దార్, సురేష్ బాబు ్ఞ ఎస్ఓ, అనిల్ డిప్యూటీ తాసిల్దార్, కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, అశోక్ ఏఈ విద్యుత్ శాఖ, మరియు ములుగు, మహబూబాబాద్ జిల్లాల పెస మొబిలైజర్లు, పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు

ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు

..ఎస్ఐ తాజుద్దీన్.

**ఏటూరునాగారం రూరల్, జనవరి 08(ప్రభాతవార్త).** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు, సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు రోడ్డు భద్రత నియమాల పై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. బుదవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొని మాట్లాడారు. పరిమితికి మించి జనాన్ని ఎక్కించి రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ వాట్సప్ గ్రూపులల్లో వచ్చేటువంటి లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి తమ వ్యక్తిగత బ్యాంకు ఎటిఎం సంబంధిత వివరాలు అడిగితే సమాచారం తెలుపవద్దన్నారు. ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మాదిరిగానే ఫోన్ చేసి డబ్బులు పంపించామని మోసాల కు పాల్పడే అవకాశం ఉంది అప్రమత్తంగా వ్యవహరించాలి. వాస్తవము అని ధ్రువీకరించుకున్న తర్వాతనే దూరంలో ఉన్న మీ కుటుంబ సభ్యులకు డబ్బులు పంపించుకోవాలి. సైబర్ నేరగాళ్ల ఊబిలో పడి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైలు సాయికృష్ణ. మధుకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**వాజేడు ప్రభాతవార్త** అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం వాజేడు మండలంలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నలుగురు లబ్ధిదారు లకు 1,71,000 మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గ్రామం గుట్టలపై నివసిస్తున్న 15 కుటుం బాల గిరిజనులను గుమ్మడొడ్డి గ్రామంలో కలిసి మాట్లాడారు వారి సమస్యలను ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అడిగి తెలుసుకున్నారు. వారికి ఇందిరమ్మ ఇంటి సర్వే నిర్వహించి ఇల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింత సమ్మయ్య దశదిన కర్మలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని పెంపొందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రత్ బాబు, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ పిఎసిఎస్ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు మాజీ మండల అధ్యక్షులు సీతారామరాజు చెన్నం ఎల్లయ్య రాణి మేకల రాంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# లింగాలరోడ్డుకు వాహనాలు బోల్తా

అధ్వాన్నంగామారినరోడ్డుపనులు

రోడ్డుపనులనుపట్టించుకోని అధికారులు

**తాడ్వాయిప్రభాతవార్త(జనవరి08)** మండలంలోని లింగాల రోడ్డూ అధ్వాన్నంగా మారింది.కొడిశల నుంచి బీటిరోడ్డు మంజూరైతె కాంట్రాక్టర్ రోడ్డుపనులను ఇష్టారాజ్యంగా చేశారని ఆరోపనలు వస్తున్నాయి. లింగాల నుంచి పస్రాకు కొందరు ప్రయాణికి బయలుదేరి వస్తూన్నారు.తొందరగా రావాలని వస్తున్నక్రమంలొ కారు అదుపు తప్పింది. రోడ్డు కిందకు పోయి బోల్తాపడింది. ఇందులొప్రయాణిస్తున్న ప్రయాణికులు గాయపడ్డారు బందాల నుంచి పస్రాకు వస్తున్నా బందాల మాజీ సర్పంచుఊకె మోహన్ రావు క్షేతగాత్రులను పసర ఆసుపత్రికి తరలించారు. ఈవిషయం గ్రామంలొ తెలసీంది రోడ్డుపనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను సంబందితశాఖ అదికారులపై దుమ్మెత్తి పోశారు. ఈరోడ్డుపనులు వలనప్రతీరోజు ఏదోకవాహనం బోల్తాపడీ గాయ పడుతున్నారని ఆరోపించారు.సంబందిత శాఖఅధికారులు రోడ్డు విషయాన్ని ఏమాత్రం పట్టించుకోక ఆరునెలలు కావస్తుందన్నారు. కోట ్లరూపాయలను ప్రభుత్వం వెచ్చించింది,.రోడ్డుఈవిధంగా మొరంపోసి వదిలేస్తె వాహనాలు బోల్తాపడి ప్రయణికులు గాయపడు తున్నారని,అధికారులు పట్టించుకోరా? అనిబందాల సర్పంచు ప్రశ్నించారు. ఇప్పటికైన రోడ్డుపనులను తొందరగా పూర్తిచేయాలని కోరారు.



# ఏటూరునాగారం వార్త

# రోడ్డు భద్రతా మాసొత్సవాలు

వాహనదారులు రహదారిపై భద్రత కలిగి ఉండాలి.

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పసర ఎస్, ఐ. వాహన దారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం నాడు గోవిందరావుపేట చౌరస్తాలో వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంచుకోవాలని పసర ఎస్సై అచ్చు కమలాకర్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసొత్సవాలు – 2025 ని పురస్కరించుకొని, హెల్మెట్ వాడకం, సెల్ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడప రాదని,త్రిబుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, ట్రాఫిక్ నియమాలపై,వాహన చోదకులకు అవగాహన కల్పించామని తెలియ జేశారు.ఈకార్యక్రమంలోపోలీస్స్టేషన్ సిబ్బంది,వాహనదారులు పాల్గొన్నారు.

# మిని మేడారానికి వేళాయె

ఆయాశాఖల అధికారులు అప్ర మత్తం కావాలి,

అంతర్గత లింకురోడ్లను ఈనెల లో పూర్తి చేయాలి

భక్తుల రద్దీపెరిగి నందున ఏర్పాట్లపై దృష్టిపెట్టండి.

అశ్రద్ధచేస్తే బాద్యత మీదెఉంటుంది.



**తాడ్వాయి ప్రభాతవార్త8 (జనవరి)**మిని మేడారానికి వేళాయె ను.పోరుగురాష్టాల నుంచివేలాదిగ భక్తులు తరలి వస్తున్నారు. గద్దేలమీదనె కాకుండా జంపన్నవాగు, చిలకలగుట్ట, వైజంక్షన్ దుకాణాల దగ్గర భక్తులు రద్దీగఉంటున్నారు. ఈఆదివారం నుంచి భక్తులు ఇసుకపోస్తె రాలనివిధంగా ఉండటం, గతంలొమునుపెన్నడు, ముందస్తు మొక్కులు జరుగలేదు. ఈఏడది లోనె ముందస్తుగ మినిజాతరకు వస్తున్నారు.సమ్మక్క సారలమ్మ పగిఢిద్దరాడజుగోవిందరాజు జంపన్న దేవతలను దర్సించు కోవడం చేస్తున్నారు. ఈఏడాది జన వరిలోనె ఈ ఏడాది చలిబాగ వనికిస్తుంది.. గచిన మూడురోజులుగ, బాగాపెరిగింది అంటుం న్నారు.అందుకోసమె భక్తులు ఈసారి మొందస్తుగ ఇస్తున్నారు. రాత్రి, పగలు అనితేడా లేకుండా దర్సనం చేసు కుంటున్నారు. అందరికీ అశ్చర్యం వేస్తుంది. ఆయాశాఖల అధికారులు అప్రమత్తం కావాలని సూచించారు. మంగళవారం రోజున మినిమేడారంపై సమీక్ష నిర్వహించ వలసిఉండెను. మెగాజాబు మేళా ఉన్నందున జరుగలేదు. ఈసమావేశం కు అన్నిశాఖల అధికారులు ఉన్నందున మినిమేడారం విషయాన్ని ప్రస్తావించారు. అంతర్గతరోడ్లను తొందరగ పూర్తిచేయాలి. భక్తులు గతనెలకంటె ఈనెలలో బాగా పెరిగినారు. అందుచేత పనులకు ఆటంకం ఏర్పడుతుంది. ఏర్పాట్లపై దృష్టిపెట్టండని మంత్రిసీతక్క ఆదేశించారు. అశ్రద్ధచేస్తె బాద్యత మీదే అవుతుందని సూచించారు. మినిజాతర ఇంకా నెలరోజులు మాత్రమె మిగిలింది. ముక్యంగా తాగునీటి ఏర్పాట్లు, భక్తులు ఆగేఏరియాలలో నల్లాలు, చేతిపంపులను చూడాలి, ఎందుకంటె గతమినిజాతర కంటె ఈసారి అధిగమించే అవకాశం ఉందని, దైవదర్సనానికి రాత్రి,పగలు అనేదిలేకుండ భక్తులు వస్తున్నారని మంత్రిసీతక్క ఆసమావేశంలొ అధికారులకు తెలిపారు. ముక్యమైన పనులు తొందరగ పూర్తిచేస్తె, భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.సౌకర్యాల ఏర్పాటుపై అధికారులు నిర్లక్షమని ఇప్పటికె విమర్సలు వస్తున్నాయి. వాటికితావియ్య కుండా పనులపైదృష్టి పెట్టాలని పదే పదెసూచించడం, ఇప్పటికైన వెల్లాలన్నారు .భక్తులనుంచి బదునాం కావద్దని హితవుచెప్పారు.

# వామ్మో...ఎమ్మార్సీ బిల్డింగ్..!


## కూలేదాకా పట్టించుకోరా!?

## కాగితాలకే ప్రతిపాదనలు

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

ప్రభుత్వ కార్యాలయ భవనాలు ఇలా కూడా ఉంటాయా అంటే అది నిజమే అని చెబుతోంది ఓ కార్యాలయ భవనం! శ్లాబు పెచ్చులు ఊడిపోయి ఎప్పుడు కుప్ప కూలుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితిలో ఈ భవనంలో కార్యాలయ నిర్వహణను నెట్టుకొస్తున్నారు. ఈ భవనం పరిస్థితి పెద్ద సార్ల దృష్టిలో ఉన్నా కొత్త బిల్డింగ్ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనట్లు తెలుస్తున్నది. ఆల్ ఇన్ వన్ అన్నట్లుగా ఆ కార్యాలయ నిర్వహణ వ్యవహారాలన్నీ ఒకే గదికి పరిమితం చేసి రోజులు వెళ్లదీస్తున్న దైన్యస్థితి నెలకొని ఉంది. ఇది గూడూరులోని మండల విద్యా వనరుల కేంద్రం నిర్వహణ కొరకు ఉపయోగిస్తున్న భవనసముదాయ పరిస్థితి. మండలంలో వివిధ యాజమాన్యాల కింద నడుస్తున్న సుమారు 150 ప్రభుత్వ విద్యాలయాలకు పెద్ద దిక్కుగా ఉండే ఈ కార్యాలయాన్ని శిథిల స్థితికి చేరుతున్న ఇలాంటి భవనంలో నిర్వహిస్తున్న తీరు ఉన్నతాధికారుల పట్టింపులేని ధోరణికి నిదర్శనంగా నిలుస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు. ఒక మండల విద్యాధికారితో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్‌పిలు, ఇతర సిబ్బంది మొత్తం 20 మంది దాకా ఇందులో నిత్యం విధులు నిర్వహిస్తుంటారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం మండలంలోని పాఠశాలల విద్యార్థులకు అందజేసే యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను కూడా ఇందులోనే స్టోర్ చేసి పంపిణీ చేస్తుంటారు. నెలనెల సమావేశాల నిర్వహణకు కూడా ఈ భవనాన్నే ఉపయోగిస్తారు. ఎమ్మీఓ ఛాంబర్, కార్యాలయ గది, సమావేశహాల్‌తో కూడిన ఈ భవనాన్ని రెండు దశాబ్దాల క్రితం నిర్మించారు. కాగా ఇటీవలి కొంతకాలంగా ఎమ్మీఓ ఛాంబర్, కార్యాలయ గదుల శ్లాబ్ పెచ్చులు ఊడి పడిపోతు ప్రమాదకరంగా మారింది. చేసేది లేక వాటిని ఖాళీ చేసి తాళాలు వేసి ఉంచారు. ఇందులో మిగిలిన ఒక హాల్‌లోకే తమ టికానా మార్చి ప్రస్తుతం దానినే అన్నింటికి ఉపయోగిస్తున్నారు. ఆ హాల్ శ్లాబ్ పెచ్చులు కూడా ఊడి పడిపోయే పరిస్థితిలో ఉంది. ఎమ్మార్సీ నిర్వహణను పక్కనే ఉన్న భవిత భవనంలో కొనసాగించాలన్నా ఆ భవన పరిస్థితి కూడా సరిగా లేదంటున్నారు. విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పుకుంటున్న పరిస్థితుల్లో విద్యా విభాగంలో మండలానికి పెద్ద దిక్కుగా ఉన్న ఎమ్మార్సీ కార్యాలయ భవనం శిథిల స్థితికి చేరుతూ ప్రమాదకరంగా మారినా పట్టించుకోకపోవడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్లాబు పెచ్చులు ఊడిపోయి క్రమంగా దెబ్బతింటున్న శ్లాబు ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందంటున్నారు. తగిన మరమ్మతులు చేపట్టి భవన పరిస్థితిని పునురుద్ధరించడమో లేక నూతన భవన సముదాయాన్ని మంజూరు చేయడమో చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్సీ భవన దుస్థితిని ఉన్నతాధికారులు పట్టించుకోవాలని మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా కోరుతున్నారు. ఇదిలా ఉండగా గూడూరు ఎమ్మార్సీ భవన సముదాయం శ్లాబు పెచ్చులు ఊడి ప్రమాదకరంగా ఉన్న పరిస్థితి ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, నూతన భవన నిర్మాణ మంజూరు కొరకు ప్రతిపాదనలు కూడా ఉన్నాయని ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. తాను ఎమ్మీఓగా భాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా భవనం గురించి అధికారులకు నివేదిక అందజేయడం జరిగిందన్నారు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ఎదురు చూస్తున్నామన్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు వెంటనే ఎమ్మార్సీ భవన సముదాయ దుస్థితిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## రైతుల సేవలో గూడూరు పిఏసిఎస్

### ధాన్యం కొంటున్నాం..ఎరువులు విక్రయిస్తున్నాం

### చైర్మన్ చల్ల లింగారెడ్డి

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్రతో కొనసాగుతున్న గూడూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్) రైతు సేవలో తన ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఈ సంఘ పరిధిలో సభ్యులుగా ఉన్న రైతులకు పంట రుణసదుపాయాన్ని మాత్రమే కాకుండా క్రమంగా ఇతర సేవలను కూడా విస్తరిస్తూ వస్తున్నది. రైతులు పండించిన ధాన్యం, మక్క పంటలను ఖరీదు చేసి రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కల్పించడంతో పాటు సీజనల్ వారీగా అవసరమైన ఎరువులు, విత్తనాలను కూడా బయటికన్నా తక్కువ ధరలకు అందిస్తు అటు రైతులకు ఆర్థికంగా లబ్ది చేకూర్చడమే కాకుండా ఇటు సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వరసగా రెండు దఫాలుగా చైర్మన్‌గా భాధ్యతలు నిర్వహిస్తూ పాలనా పరంగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకున్న పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి 'ప్రభాతవార్త' తో తమ పిఏసిఎస్ ప్రగతి వివరాలను పంచుకున్నారు. గూడూరు పిఏసిఎస్ 1987లో స్థాపితం కాగా వందల సంఖ్యలోనే నాడు రైతుల సభ్యత్వం కలిగి ఉండగా ఇప్పుడు 8405 మంది రైతులు సభ్యులుగా తమ సొసైటీ నడుస్తున్నదని తెలిపారు. ఇంతకాలంగా చెన్నారావుపేట పిఏసిఎస్ పరిధిలో కొనసాగిన మండలంలోని గుండెంగ, గాజులగట్టు, మదనాపురం గ్రామాలను కూడా గూడూరులోనే విలీనం చేసారని, వారికి కూడా ఈ సంవత్సరం నుండే అన్ని సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం వానాకాలం, యాసంగి సాగుకు సంబంధించి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం ఖరీదు చేస్తున్నామని, సాగుకు అవసరమైన ఎరువులకు కూడా ఎలాంటి లోటు లేకుండా రైతులకు అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రస్తుతం పిఏసిఎస్ కార్యాలయం నుండి కస్టమర్ సర్వీస్ కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భారీగా సన్న ధాన్యం ఖరీదు....

ఈ వానాకాలం సీజన్‌లో పండించిన ధాన్యం సేకరణ కొరకు పిఏసిఎస్ పరిధిలోని వివిధ గ్రామాల్లో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు లింగారెడ్డి తెలిపారు. ఈ సీజన్‌లో గతంలో కన్నా ధాన్యం సేకరణ ఎక్కువగా జరిగిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాల నుండి ఈసారి 1654 మంది రైతుల ద్వారా 78278 క్వింటాళ్ల సన్న ధాన్యం ఖరీదు చేసి మద్దతు ధరతో పాటు బోనస్ అందజేసినట్లు తెలిపారు. ఈ వ్యాపారం ద్వారా సంఘానికి రూ. 23 లక్షల ఆర్థిక లబ్ది చేకూరనుందని తెలిపారు. అదేవిధంగా ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు వరి, మక్క రైతులకు 2441.47 టన్నుల యూరియా, 108.25 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు తక్కువ ధరలకు అందజేసినట్లు తెలిపారు.

పంట రుణాల కింద రూ.6.91 కోట్లు....

గూడూరు పిఏసిఎస్ పరిధిలో ఈ సంవత్సరం రైతులకు పంట రుణాల కింద రూ.6.91 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సంఘానికి చెందిన మొత్తం సభ్యుల్లో 933 మంది ఈ పంట రుణాలు పొందారని తెలిపారు. ఇందులో రెన్యువల్స్‌తో పాటు కొత్త రుణాలు కూడా ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ రుణమాఫీ కింద పిఏసిఎస్ పరిధిలోని 639 మంది లబ్ది పొందినట్లు తెలిపారు. మూడు దఫాలుగా అమలైన రుణ మాఫీలో మొదటి సారి 543 మందికి, రెండవసారి 131 మందికి, మిగిలిన రైతులకు మూడవసారి రుణమాఫీ అమలైందన్నారు. రుణమాఫీ కింద మొత్తం రూ.4.58 కోట్లు రైతులకు మాఫీ జరిగిందని చల్ల లింగారెడ్డి తెలిపారు. సొసైటీ పరిధిలో రెండు భారీ గిడ్డంగులు కూడా నిర్మించుకోవడం జరిగిందని, వాటిని కూడా అవసరాన్ని బట్టి సద్వినియోగం చేసుకుంటున్నామని తెలిపారు. పిఏసిఎస్ అభివృద్ధి బాటలో పయనించేందుకు తనతో పాటు మిగతా పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తనకు ఎంతగానో సహకరిస్తున్నారని, సభ్యులుగా ఉన్న రైతులు కూడా సంఘ శ్రేయస్సుకు సహకరించాలని కోరారు.



## ప్రభుత్వంపై అన్ని వర్గాల అసంతృప్తి

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*జనవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. యువత పతంగులను ఎగరవేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ తీరుకు పార్టీ శ్రేణులు బెలూన్లను ఎగరవేసి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి అమలు చేయడం మర్చిపోయిందని అన్నారు. 6 గ్యారంటీలు గయబ్ అయ్యాయి, 420 హామీలు వట్టి మాటలే అని రుజువైంది. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసం, పోలీసుల పాలన సాగుతోంది, ప్రజా పాలన కాదు ప్రతీకార పాలన నడుస్తోంది అని విమర్శించారు. మహిళలు ఉద్యమ భాగంలో ముందు భాగంలో నిలిచారు, ఉద్యమానికి అండగా ఉన్న మహిళల అభివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ అమలు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పెన్షన్, వితంతువులకు పెన్షన్లు, వడ్డీ లేని రుణాలు, కేసీఆర్ కిట్, న్యూట్రీషియన్ కిట్స్, 104 వాహన సౌకర్యం, బీడీ కార్మికులకు పెన్షన్ సహా పదుల సంఖ్యలో మహిళల కోసం పతకాలు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసింది అని అన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప మహిళల కోసం చేసిందేమిటని ప్రశ్నించారు? కాంగ్రెస్ చేసింది మోసాలు తప్ప మంచి కాదు, ప్రతి పక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాడుతోంది, మా నాయకులు ప్రజల పక్షాన పోరాడుతున్నాం, పోరాడుతున్న మాపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఈ రోజు రాహుల్, రేవంత్ రైతు డిక్లరేషన్ బోగస్ డిక్లరేషన్ అయ్యింది.

**నాడు వరంగల్ వేదికగా కాంగ్రెస్ మాట...**

అబద్దాల ఆటలా మారింది. రైతులకు గ్యారంటీ లేని రాహుల్ గ్యారంటీ పంటలకు నీళ్లు కట్, వ్యవసాయానికి పవర్ కట్ వడ్లకు బోనస్ కట్, సగం మంది రైతులకు రుణమాఫీ కట్, రైతులకు రైతుబంధు కట్, కౌలు రైతులకు భరోసా కట్ ఆడబిడ్డలకు స్కూటీలు కట్, పెళ్లి కూతుర్లకు తులం బంగారం కట్, తెలంగాణ మహిళలకు 2500 నగదు పంపిణీ కట్, ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కట్, అవ్వ, తాతలకు పింఛన్ కట్, విద్యార్థులకు నగదు సాయం కట్, ప్రజా పాలన కాదిది... పాపాల పాల నఅన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదు, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు.

**వినూత్న నిరసనలు...**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లాలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీ, పతంగుల ఎగరవేత, బెలూన్ల ఎగరవేత కార్యక్రమాలను నిర్వహించారు. అయితే గులాబీ శ్రేణులు పోటీల్లో వినూత్న శైలిని కనబరిచారు. మహిళలు ముగ్గులు వేశారు. అయితే ముగ్గులతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలేవని, అమలు ఎప్పుడని ప్రశ్నించారు, తులం బంగారం, స్కూటీలు, 2500 ఎప్పుడిస్తారని ముగ్గులు వేసి మరీ ప్రశ్నించారు. రైతుల రైతుబంధు, రుణమాఫీపై కాంగ్రెస్ దోకాను ఎండగట్టారు, యువత మా ఉద్యోగాలేవని రాసి మరి నిరసన తెలిపాయి.

**గాలి పటం... కేటీఆర్‌పై ప్రేమ...**

కాగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువత గాలి పటాలను ఎగరవేస్తూ... వి లవ్ కేటీఆర్, వి ఆర్ విత్ కేటీఆర్ అని రాసిన గాలి పటాలను ఎగరవేశారు. అంతే కాకుండా 6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రశ్నలు వేస్తూ రాసిన బెలూన్లను గాలిలో ఎగరవేశారు. విజేతలకు బహుమతుల ప్రదానం ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. విజేతలకు అభినందనలు తెలిపారు. కాగా పోటీలో 4వ డివిజన్‌కి చెందిన ఎం కల్పన మొదటి బహుమతి గెలుచుకున్నారు. కాగా రెండో, మూడో స్థానాల్లో 49వ డివిజన్‌కు చెందిన పీ వర్షిక, 54వ డివిజన్‌కు చెందిన ఏ మానస నిలిచారు. కాగా విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతాపూర్వకంగా బహుమతులను అందజేశారు.

**ఫార్ములా ఈ రేస్....**

భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు గారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరం చేయడంలో భాగంగా ఐటీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రపంచాన్ని హైదరాబాద్ వైపు చూసేలా చేశారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ నగరాన్ని ముందు వరుసలో ఉంచారు. హైదరాబాద్ కీర్తిని పెంచే ప్రయత్నంలో ఫార్ములా ఈ రేస్‌ను తెలంగాణ ప్రభుత్వం తరఫున నిర్వహించారు. ఈ రేస్ ద్వారా హైదరాబాద్ కు 700 కోట్ల లబ్ది చేకూరింది. ప్రభుత్వ అకౌంట్ నుంచి నిర్వహణ సంస్థకు నగదు పంపిణీలో ఎక్కడా కేటీఆర్ గారి జోక్యం లేనప్పుడు అవినీతి ఎలా అవుతుంది, ఇది కల్పితంగా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత కేసు మాత్రమే, ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ గారిపై కేసులు పెడుతున్నారు. గతంలో పలు అంశాల్లో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని అంటూ ప్రభుత్వంలోని మంత్రులు అనడం వారి కుట్రలకు నిదర్శనం. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆపం, కేటీఆర్ కి అండగా బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమిస్తాయి అని అన్నారు.

# అజం జాహి మిల్లు భూములను సమగ్ర సర్వే చేయించాలి

**అజం జాహి మిల్లు భూమిలో కార్మిక భవనాన్ని నిర్మించాలి**

**తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్**

**కూరపాటి వెంకటనారాయణ**

ప్రభాతవార్త ప్రతినిధి , వరంగల్

ఆజం జాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చి స్థానిక వస్త్ర వ్యాపారి వ్యాపార భవన సముదాయాన్ని నిర్మించడానికి మరొకసారి ప్రయత్నం వరంగల్ నగర వాసులను విస్మయానికి గురిచేసిందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. పదివేల మంది కార్మికులకు ఉపాధి ఆదాలను కల్పించిన వరంగల్ పట్టణానికి ప్రతిష్టాత్మకమైన మిల్లును మూసివేయడమే కాకుండా భూములను అమ్మి వేయడం చివరికి కార్మికుల భవన భూమిని కూడా అన్యాక్రాంతం కావడం వరంగల్ నగర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నని వరంగల్ నగర పౌర సమాజం పక్షాన సీనియర్ సిటిజన్స్ మేధావులు అడ్వకేట్స్ ప్రజాసంఘాల ప్రతినిధులు బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ మరియు ప్రజల భూములు అన్యాక్రాంతం కావడం కబ్జాకు గురి చేయడం నిరంతరాయంగా కొనసాగడం వరంగల్ ప్రజలను మరింత ఆందోళనకు గురి చేస్తున్నదని పౌర సమాజం ఆందోళన చెందుతున్నదని ఇప్పటికైనా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ భూములను కాపాడడానికి ముఖ్యంగా ఆజం జాహి మిల్లు మొత్తం భూములను గురించిన సమగ్ర సర్వే చేసి వివిధ సంస్థలకు అమ్మిన భూములు పోగ మిగిలిన భూముల వివరాలు వరంగల్ నగర ప్రజల ముందు పెట్టాలని డిమాండు చేశారు. జంజాహి మిల్లు భూమిలో ర్యాంకి, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, హౌసింగ్ బోర్డు మరియు ఇతర సంస్థలు ఎంత భూమిని కొనుగోలు చేశాయి, ఇంకా మిగిలిన భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది అనే వివరాలు ప్రజాస్వామ్యంలో ప్రజలకు తెలవవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వరంగల్ తూర్పు నగరం ప్రజల అభివృద్ధికి అజం జాహి మిగులు భూములు ఎంతో ఉపయోగపడతాయని వరంగల్ సివిల్ సొసైటీ భావిస్తున్నదని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరండంలో విన్నవించడం జరిగింది. కార్మిక భవనానికి సంబంధించిన భూమి ఇతరులకు అక్రమంగా చెందడంలో సహకరించిన అధికారులు, అనధికారుల వివరాలు బయట పెట్టవలసిందిగా వరంగల్ ప్రజలు, నగర సివిల్ సొసైటీ కోరుతున్నదని వరంగల్ తూర్పు నగరంలో ఇప్పటికే ప్రజా ఉపయోగం కొరకు భూమి కొరతగా ఉన్న సందర్భంలో ఆజం జాహీ మిల్లు మిగులు భూములనైన కార్మిక సమాజానికి,ప్రజలకు దక్కే విధంగా ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆజం జాహి కార్మిక భవన భూమిని మిల్లు స్మారక భవనాన్ని నిర్మించవలసిన కనీస బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పై ఉందని సివిల్ సొసైటీ సభ్యులు ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కు మెమోరండం సమర్పించిన వారిలో ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ , పుల్లూరు సుధాకర్, సోమ రామమూర్తి, వీరమల్ల బాబురావు, కొండ్రెడ్డి మల్లారెడ్డి,, పెండ్లి ఉపేందర్ రెడ్డి , మహమ్మద్ బాసు, చందుపట్ల శ్రీలత రెడ్డి,సోమిడి శ్రీనివాస్ , జెండా అంబయ్య ఉన్నారు. ఆజం జాహీ మిల్లు కార్మికుల భవనానికి సంబంధించిన భూమిని కాపాడాలని మిగులు భూములను రక్షించాలని వరంగల్ జిల్లా మంత్రులకు ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు కూడా ఈ వినతి పత్రాలను సమర్పిస్తున్నట్లు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయన తెలిపారు.






# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సైబర్ పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

సైబర్ జాగ్రత్త కార్యక్రమంలో భాగంగా బుధవారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని సాంఘిక సంక్షేమ పాఠశాల లోని విద్యార్థులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ వేగం పోలీసులు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశాల్లో ముందుగా సైబర్ క్రైం ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నారో విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు.




ప్రధానంగా ప్రస్తుతం ఫైబర్ నేరగాళ్ల డిజిటల్ అరెస్టు అంటూ మోసాలకు పాల్పడుతూ తీరును సైబర్ అధికారులు విద్యార్థులకు తెలియజేయడంటో పాటు పోలీసులు ఎప్పడు డిజిటల్ అరెస్ట్ లు చేయరని. పోలీస్ యూనిఫారం ధరించి వీడియో కాల్ ద్వారా డిజిటల్ అరెస్టు చేస్తాం సైబర్ నేరగాళ్ళ బెదిరింపులకు కంగారు పడవద్దని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసానికి గురైతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం చేయడం ద్వారా పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం వుంటుందని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ రవి ,సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు ..

**ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి...**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**

జనవరి 8 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:

మధ్యాహ్నా భోజన విషయంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. బుధవారం వరంగల్ రంగశాయిపేట ఉన్నత ప్రాథమిక పాఠశాలలను అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పాఠశాల గదులను, మధ్యాహ్నా భోజనం షెడ్డును, మరుగుదొడ్లు ఉన్న ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించి అక్కడి అపరిశుభ్రతపై ప్రధానోపాధ్యాయులు శారదాబాయి ని మందలించారు. పాఠశాల పరిసరాలలో ఉండవలసిన పిల్లలు రోడ్లపై ఎందుకు కనిపిస్తున్నారని ఉపాధ్యాయులు ని ప్రశ్నించారు. పాఠశాల గేటును సమయానుసారం తెరువాలన్నారు.అనంతరం కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి బాక్స్ యొక్క తాళం డిఈఓ కంట్రోల్ లో ఉండవలసిందిగా సూచించారు. పిల్లలకు వారు తినే భోజనాలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి నిర్ధారించుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అంగన్వాడిలోని రికార్డులు పరిశీలించి పిల్లల వయసుకు తగిన వెయిట్ ఉండాలని అంగన్వాడి ఆయాను ఆదేశించారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాల సందర్శించి పరిసర ప్రాంతాల్లో చెట్ల పొదల్లు లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్, హయ్యర్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి నవీన్ ను ఆదేశించారు.ఈ సందర్భయలో ఆయా కళాశాల, డిగ్రీ కళాశాల, ఆయా స్కూలు యాజమాన్యం, టిజిఈడబ్ల్యుఐడీ ఈఈ జనార్దన్ రెడ్డి, డి ఇ రాజేందర్, ఏఈ అజీజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.





# శీలం మల్లేశం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం.

**శీలం అనిల్ కుమార్ నీ అభినదిస్తున్న గ్రామస్థులు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో ఇటీవలే మృతిచెందిన చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వీణవంక రమేష్ చారి సతీమణి మరణించగా వారి కుటుంబానికి శీలం మల్లేశం మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మృత్యున్న కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ శీలం అనిల్ కుమార్ శీలం మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేదోడు బాదోడుగా ఉంటూ కుటుంబ సభ్యులకు అందించడంలో గిత్త వహిస్తున్న శీలం అనిల్ కుమార్ కు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒడిస్సా గొల్లె సురేష్ కుమార్ 2000 కోకో ప్లేయర్ పాములపర్తి పని కుమార్ 2000 జూనియర్ లెక్చరర్ కాన్ రాత్. సంపత్ 1000 బిజెపి నాయకులు నాంపల్లి మమత అశోక్ 25 కేజీల బియ్యం కాంగ్రెస్ నాయకులు గోపాల్పూర్ వాస్తవ్యులు జెల్లీ సారయ్య 25 కేజీల బియ్యం అందించినట్లు క్లబ్ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు స్వరూప వెంకటేష్ యువ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్ వెంకటరమణ గోడిశాల వినయ్ గౌడ్ గొడిశాల ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాత అమ్మాడు మనుమరాలు కూల్చారు..

**లభో దిబో అ్నట్టున్న భాదితులు.......**

**అగ్రవర్ణాల అహంకారానికి. దళిత వికలాంగురాలు ఇల్లు కూల్చివేత.**

**అంబేద్కర్ జిల్లా నాయకులు సాతూరి రాజమోళి..**

**దళిత సంఘాల నాయకులు శనిగారము వెంకటేష్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి .

మండల కేంద్రంలోని తను కొనుగోలు చేసిన భూమిలో రేకుల షెడ్డుతో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న క్రమములో ఇంటిని ట్రాక్టరుతో నేలమట్టం చేసి కూల్చిన క్రి శే .సురవరం బుచ్చిరెడ్డి వీరి కుమారుడు సూరవరం తిరుపతిరెడ్డి కూతురు శృతి రెడ్డి అల్లుడు కటుకూరి రాంభూపాల్ రెడ్డి సీతారాం రెడ్డి ముగ్గురితో పాటు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పట్టబగలు దళిత వికలాంగురాలు అయిన బొల్లిపోగు లలిత ఇంటిని మేము లేని సమయంలో కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు వెంకటేష్ రాజమోళి లలిత తెలిపిన వివారల ప్రకారం బాధితురాలి గత 35 ఏండ్ల కిందట బుచ్చిరెడ్డి అనే రైతు వద్ద కొనుగోలు చేసి డాక్యుమెట్లతో కొనుగోలు చెయ్యగా బుచ్చిరెడ్డి మరణానంతరం మా సంతకాలు లేవని మేం ప్లాట్లు ఇయ్యమని వారి కుటుంబ సభ్యులైన సూరవరం తిరుపతిరెడ్డి. శృతి రెడ్డి రాంభూపాల్ రెడ్డి తరచుగా గొడవలు పడుతూ వేసుకున్న గుడిసెలను ఇళ్లను ధ్వంసం చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దళిత బిడ్డలను అవమానించడం మంచిది కాదని దళిత సంఘాల నాయకులు శనిగరం వెంకటేష్ అంబేద్కర్ జిల్లా నాయకులు సాతూరి రాజమోళి ఈ సందర్భంగా అన్నారు. ఎండి సలీం ఇంటిలో ఉండగా ఇల్లు కూల్చుడానికి వచ్చిన వారిని ప్రాధే పూర్వకంగా ఆగమని అడిగిన బయటనే ఉండి వారు ట్రాక్టర్ తో నేలకోల్చుతుంటే భయపడి బయటకు పరుగులు తీశారని ఇలాంటి దౌర్జన్యం చేస్తున్న వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు మీడియా ద్వారా వివరించారు మీరు ఖాళీ చేయకపోతే ఇంటిలోనే సమాధి చేస్తామని అనడం విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు ఇల్లను పూసిన వారిని వెంటనే శాకాపరమే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలనిఈ సందర్భంగా వారు అన్నారు



జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# మహిళలపై లైంగికవేధింపులు చట్టరీత్యా నేరం

## - మాదకద్రవ్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పనిచేసేచోట మహిళలపై లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళల, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినిలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పనిచేసేచోట మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013 (నివారణ, నిషేధం, పరిహారం), మహిళా సాధికారత, నషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మిషన్ పరివర్తన కింద మాదకద్రవ్యాల నిరోధచట్టం, బాలకార్మికచట్టం, పోక్సో యాక్ట్‌లపై జిల్లా, మండలఅధికారులు, మహిళా ఉద్యోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటుసంస్థల్లో, జిల్లా, మండలస్థాయి అన్నిశాఖల కార్యాలయాల్లో పనిచేసే మహిళల దృష్ట్యా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐసీసీ)లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలో ఉండే సభ్యుల పేర్లు, ఫోన్‌నంబర్‌లు ఆయా కార్యాలయాల్లో అందరికీ కనిపించే విధంగా బోర్డు ఉండాలన్నారు. అక్కడ పనిచేసే ఏమహిళ అయినా వేధింపులకు గురైతే ఈ కమిటీలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. తద్వారా ఈ కమిటీ విచారణ జరిపి శాఖాపరమైన, చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అలాగే లోకల్ కంప్లయింట్ కమిటీకి ఫిర్యాదు చేయాలంటే జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డీహెచ్‌ఈడబ్ల్యు), జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని కోరారు. అదేవిధంగా మహిళా హెల్ప్ లైన్‌నంబర్ 181లో కూడా ఫిర్యాదుల కొరకు సంప్రదించాలని వెల్లడించారు. అలాగే మాదకద్రవ్యరహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగులను తనిఖీ చేయాలని సూచించారు. యువతమత్తుకు బానిస కావొద్దన్నారు. మాదకద్రవ్యాల వ్యసనంతో జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాలను నిరోధించేందుకు నషాముక్త్ భారత్‌లో భాగంగా మిషన్ పరివర్తన కింద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బీబీఏ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, న్యూ హోప్ అసోసియేషన్ ఎస్‌ఎల్‌స్‌ఏ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ పనిచేసేచోట మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013, మాదకద్రవ్యాల నిరోధచట్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, జౌళిశాఖ అధికారి చౌడేశ్వరి, జీసీడీఓ గౌసియాబేగం, ఇతర జిల్లా, మండల అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# దేవస్థానాల అభివృద్ధిపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష

పాలకుర్తి, జనవరి 8 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలోని ప్రముఖ వల్మీడి దేవస్థానం, పాలకుర్తి సోమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఆలయ ప్రాంగణాల్లో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆలయాల పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ప్రధాననిర్మాణ పనులు, సౌకర్యాలకల్పన, భక్తులకు అందించవలసిన సేవలపై దృష్టిసారించామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా నిలిచిపోయిన పనులను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరారు. దేవస్థానాల అభివృద్ధికోసం ఇప్పటికే కేటాయించిన నిధులవినియోగం వివరాలను సమీక్షించారు. అభివృద్ధి పనులకు ఇంకాఅవసరమైన నిధులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తాగునీరు, పారిశుధ్యం, ప్రామాణిక ఆవరణలు, లైటింగ్ వంటి సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత మెరుగుపరచడంకోసం సదుపాయాలు కల్పించాలని చెప్పారు. పర్యాటక కారిడార్‌తో అనేకమందికి ఉపాధిఅవకాశాలు వస్తాయని వారు అభిప్రాయపడ్డారు. సమీక్ష సమావేశంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, గ్రామనాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.



# రెండవరోజు ముగిసిన పారాలీగల్ వాలంటీర్ శిక్షణ

జనగామ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :

జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో పారాలీగల్ వాలంటరీ రెండవరోజు శిక్షణ బుధవారంతో ముగిసింది. జిల్లా న్యాయసేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ పారాలీగల్ వాలంటరీలో సమాజంకోసం పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని, ఎవరైనా చదువుకున్న వారు పిఎల్‌విగా ఉండవచ్చు కానీ సమాజంలో సేవ చేయాలనిఆలోచన ఉన్నవాళ్లు మాత్రమే దీంట్లో తట్టుకోగలరని తెలిపారు. చట్టాల గురించి తెలుసుకున్న ప్రతీ పిఎల్‌వి ప్రతిమూల గ్రామంలో పేద ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. చైల్డ్ రైట్స్ గురించి స్కూల్లో, కాలేజీలలో అవగాహన తీసుకురావాలని. అదేవిధంగా మారుమూల ప్రజలలో చదువుకోకుండా ఉన్న పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూలుకు పంపించే విధంగా ప్రయత్నించాలని తెలియజేశారు. మానసికంగా, అంగ వైకల్యం ఉన్నవారికి న్యాయపరంగా సహాయం చేసి వారికి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లిఖిత సైకాలజిస్ట్ చిన్నపిల్లలపై ఎలా ప్రవర్తించాలి, వారికి ఏ విధమైన కౌన్సిలింగ్ ఇవ్వాలి పెద్ద వారితో ఎలాప్రవర్తించాలి వారికి ఎలా కౌన్సిలింగ్ ఇవ్వాలి అనే మెలకువలు నేర్పించారు. ఫ్యామిలీ మీటర్స్‌లో భార్యాభర్తలను ఎలాకలపాలి వారికున్న సమస్యలను ఎలా తెలుసుకోవాలని బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికారి సంస్థకార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ సి.విక్రమ్‌తోపాటు డాక్టర్ లికిత సైకాలజిస్ట్, బిక్షపతి అడ్వకేట్, చీఫ్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో టీపీటీఎఫ్

తరిగొప్పుల, జనవరి 8 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కృషి చేస్తుందని తరిగొప్పుల మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడుతున్నాయని, నాణ్యమైనవిద్యను విద్యార్థులకు అందిస్తూ ఉత్తీర్ణతాశాతాన్ని పెంచుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు జోసఫ్ బేబీ, ఉపాధ్యాయులు కొండ శ్రీనివాస్, మనుక సంపత్, కొయ్యడ శ్రీరాములు, జయేందర్, యూసఫ్, గూడ నాగరాణి పాల్గొన్నారు.



# నియోజకవర్గం సస్యశ్యామలం చేయడమే నాధ్యేయం

## - 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కడియంశ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని అశ్వరావుపల్లి గ్రామశివారులోగల దేవాదుల ప్రాజెక్టు ద్వారా నిర్మించిన అశ్వరావుపల్లి రిజర్వాయర్ వద్దకు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియంశ్రీహరి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిజర్వాయర్ వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించి అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడికాలువ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వ్యవసాయానికి





సాగునీరు అందిస్తానని ప్రజలకు మాట ఇచ్చానని, ఇచ్చిన మాటప్రకారం జిల్లా కలెక్టర్‌ను కలిసి మాట్లాడి, అధికారులతో కలిసి అనేకమార్లు సమీక్షలు నిర్వహించి కాంట్రాక్టర్లతో మాట్లాడి పంట కాలువలకు సంబంధించిన పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం తిరిగే లోపే దేవాదుల కుడికాలువ ద్వారా సాగు నీటిని విడుదలచేసి రఘునాథపల్లి, లింగాలఘనపూర్ మండలాలకు చెందిన 50వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అయన తెలిపారు. అదేవిదంగా దేవాదుల కుడి కాలువద్వారా చెరువులు, కుంటలు సైతం నింపడం జరుగుతుందన్నారు. స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ ద్వారా కూడా కొంతమేర మిగిలి ఉన్న పంటకాలువల పూడికతీత పనులు పూర్తిచేసి వ్యవసాయానికి సాగునీటితో పాటు చెరువులు కుంటలు నింపడం జరుగుతుందని అయన తెలియజేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పంటకాలువలకు సంబంధించిన ల్యాండ్ ఆక్వాజేషన్ సమస్యను సైతం అధికారులతో మాట్లాడి పరిష్కారించి వచ్చే వర్షాకాలం ఘనపూర్ నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు పశ్చిమ భాగంలో ఉన్న స్టేషన్ఘన్పూర్, చేర్యాల, జనగామ, చెన్నూరు నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు 2003లో దేవాదుల ప్రాజెక్టు ద్వారా రిజర్వాయర్లు నిర్మాణం, పంట కాలువల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ 20ఏళ్లు గడిచిన నిర్మాణ బడ్జెట్ పెరిగి నేటికీ పూర్తికాలేకపోయాయని అయన తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, తహసిల్దార్ మోసీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి లింగాలజగదీష్ చందర్ రెడ్డి, రఘునాథపల్లి, లింగాలఘన్పూర్ తాజా మాజీ జెడ్పిటిసిలు బొల్లంమణికంఠ, గుడి వంశీధర్‌రెడ్డి, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్, జిల్లా నాయకులు మాసాన్ పల్లి లింగాజీ, మేకల నరేందర్, వివిధ గ్రామాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రతీనెలా ఇస్తామన్న రూ.2500 ఇంకా ఎప్పుడూ..

బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :

మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ఇంకాఎప్పుడు ఇస్తారని పిఎసిఎస్ వైస్ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ మండలమహిళ అధ్యక్షురాలు మద్దికుంట రాధారెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలముందు హామీ ఇచ్చి గద్దెనెక్కి13నెలలు అవుతున్నా సీఎంరేవంత్ రెడ్డి మహాలక్ష్మీపథకం ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు అన్నారు. జార్ఖండ్‌లో సీఎంగా ప్రమాణం చేసిన హేమంత్ సోరెన్ నెలరోజులు కాకముందే ఇచ్చినమాట ప్రకారం మహిళలకు రూ.2500 ఇస్తున్నారని తెలిపారు.

## ఉచిత గర్భకోష వ్యాదుల చికిత్స శిబిరం

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని మండలంలోని కమ్మపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంనకు



ముఖ్య అతిథిగా స్థానిక పశువైద్యాధికారి డా.వింద్య హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించవలెను దాని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షణ్ వేయించుకోవడం వలన దనుర్వాతం రాకుండా నివారించవచ్చు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుంది. గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి. అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ శిబిరంనకు పంచాయతీ కార్యదర్శి బాల్నె మహేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ యండి జహంగీర్, వీఏ మనూజ, గోపాలమిత్రలు పి.సురేందర్, బి.మధూకర్, కే. అన్వేష్, గ్రామ రైతు సోదరులు హాజరయ్యారు.

## గార్మి షరీఫ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ బేగ్ నిర్వహించిన గార్మి షరీఫ్ ఉత్సవాల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గార్మి షరీఫ్‌కు పుష్పగుచ్చాలు సమర్పించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి గార్మి షరీఫ్‌తో పాటు వెంకటేశ్వరస్వామి, గణపతి చిత్రపటాలకు ఎమ్మెల్యేకి మైనార్టీ నాయకులు బహూకరించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని హిందూ ముస్లిం బాయి బాయి అని సోదర భావంతో కలిసి జీవనం సాగుతుందని ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అలాగైతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## డయగ్నోస్టిక్స్ సెంటర్స్‌పై చర్యలు తీసుకోవాలి వినతి

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

నర్సంపేట ప్రైవేటు ఆసుపత్రిలో అవుట్ పేషంట్ ధరలు తగ్గించాలని అనుమతిలేని డయగ్నోస్టిక్స్ సెంటర్స్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, మాజీ స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణ పరిధిలో ఉన్న ప్రైవేటు



ఆసుపత్రిలో అనారోగ్యానికి గురైన పేషంటు నుండి ప్రైవేటు ఆస్పనరతుల యాజమాన్యాలు ఓపీ సుమారు 400 రూపాయలు తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలోని డయాగ్నోస్టిక్స్ ఎలాంటి అనుమతి లేకుండా డయగ్నోస్టిక్స్ టెస్టులు నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని కోరారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు.




మంగళవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన నిర్వహించిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపీ, అనస్థీషియా, ఫీజుల పెంపు ఆలోచనను ఐఎంఏ విరమించుకోవాలని కోరారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైద్యం పేరుతో నిబంధనలు విరుద్ధంగా దోచుకుంటున్న ప్రైవేటు ఆసుపత్రులపై వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాలను ఆసరా తీసుకొని ఆసుపత్రులకు వచ్చే మధ్యతరగతి రోగులను ఓపీ టెస్టులు, ఐపీ ఆపరేషన్ అంటూ వేలాది రూపాయలను మానవత్వం ప్రదర్శించకుండా దోచుకుంటున్నారన్నారు. ఆసుపత్రులను అధికారులు తనిఖీ చేసి నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి. మాషుక్, నాయకులు బెజ్జంకి అచల, గణిపాక బిందు, గడ్డం నిర్మల, జన్ను నీల, తిరుపల్లి లక్ష్మీ, పల్లెపు ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర హక్కు చట్టం అమలు చేయాలి

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

కనీస మద్దతు ధర హక్కు చట్టం అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు అన్నారు. బుదవారం జాతీయ రైతు సంఘం నాయకులు జగ్జీత్‌సింగ్ దల్లెవాలే 44 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోనందున నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం ఆధ్వర్యంలో ఆందోళన చేయగా ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకొని మూడు సంవత్సరాలు దాటింది. ఇదే సందర్భంలో మోడి రైతులకు క్షమాపణ చెబుతూ కనీస మద్దతు ధర హక్కు చట్టం చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు దాని ఊసేత్తలేదు. పైగా మోడి ప్రభుత్వం మరొక రూపంలో కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. మద్దతు ధర హక్కు చట్టం కోసం పంజాబ్లో గత రెండు నెలలుగా రైతు ఉద్యమాలు చేస్తుంటే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారు. ప్రబుత్వం ఇదే విధానాలు కొనసాగిసేనత మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూలక్క, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు రంజిత్, మాడ అశోక్, బుర్ర వీరస్వామి, భద్రాజి, సోమయ్య, విజయ, సులోచన లక్ష్మి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త

స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడాపోటీలు విజయవంతంగా ముగిసాయి. నెహ్రూ వరంగల్ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రికెట్ వాలిబాల్, కబడ్డీ, బ్యాట్మెంటన్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను



చాటుకున్నారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. వారి యొక్క పట్టుదల నైపుణ్యానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. పోటీతత్వం ఉంటే మంచి విజయాలు సాధిస్తారన్నారు. అలాగే శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. అందరి సహకారంతో క్రీడా మేళ విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వీ.జానకి, డా.వాసుదేవమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, అశ్విన్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంగల్‌రావు, యువ కేంద్రం వాలంటీర్లు గాలి బిక్షపతి, ఎల్దండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిఎస్‌పి జిల్లా అధ్యక్షుడిగా కృష్ణంరాజు

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త

తెలంగాణ పంచాయతీ సెక్రటరి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు నూతన కమిటిని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా కాల్‌నాయక్‌తండా పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్‌గౌడ్, జాయింట్ సెక్రటరిగా పాపయ్యపేట గ్రామ కార్యదర్శి కత్తరపల్లి రాజు ఎన్నిక కాగా ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్‌గా ఖాదర్‌పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్నలు ఎన్నికయ్యారు. కాగా ఈ కమిటిలో మండలానికి తగిన ప్రాధాన్యతలభించిందని వారు పేర్కొన్నారు. జిల్లా కమిటిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటు

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త

మహిళా ప్రజాప్రతినిధుల పట్ల బిజెపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటని మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆసీఫ్ అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ఎంపి ప్రియాంక గాంధీని బిజెపి నాయకులు కించపరిచేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తులు ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే బిజెపి నాయకులు ఈ వాఖ్యలను వెనకకి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.






# భూ పరిపాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం భూ పరి పాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతులు, భూ యజమానుల హక్కుల రక్షణ, భద్రతతోపాటు పలు రకాల సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం భూ భారతి బిల్లును అమల్లోకి తేనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏదన్నా భూ సమస్య ఎదురైతే పైసా ఖర్చు లేకుండా ఉచిత సలహాలు పొందేందుకు వీలు కల్పించారని తెలిపారు. భూ వివాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా జిల్లా స్థాయిలోనే రెండు అప్పీళ్ల వ్యవస్థలు ఉంటాయని, ధరణి స్థానంలో 19 సెక్షన్లతో తెలంగాణ భూ భారతిబిల్ ఆర్వోఆర్ 2024 బిల్లును ప్రభుత్వం అందుబాటులో కి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అట్టి సమస్యలను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ. మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి**

చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షే మ, బాలికల, ఆశ్రమ పాఠశాల, కళాశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినీలు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి నుండి, 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడినట్లు చెప్పారు. ఎస్సీ ,ఎస్టీ, బిసి, జనరల్ విద్యార్థినీలు ఫిబ్రవరి 1 నాటికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 23 ఫిబ్రవరి నాడు ఐదవ తరగతితో పాటు, బ్యాక్ లా గ్ విద్యార్థినిలకు అడ్మిషన్ల కోసం తమకు కేటాయించిన సెంటర్ లో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తరగతులు ఆంగ్ల మాధ్యమంలో బోధించబడతాయని చెప్పారు. అర్హులైన విద్యార్థినీలు సంబంధిత ధ్రువపత్రాలతో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## కేటీఆర్ పై వస్తున్న ఆరోపణలకు భయపడే ప్రసక్తే లేదు

**కెటిఆర్ సేనా భూపాలపల్లి**

**జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి..**

గణపురం జనవరి 8 ప్రభాతవార్త



కెటిఆర్ ఏలాంటి తప్పు చెయ్యలేదని, తప్పు జరగలేదని కావాలనే కేటీఆర్ పై కేసులు సృష్టిస్తున్నారని కెటిఆర్ సేనా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేటీఆర్ పై పెడుతున్న కేసులను ఏ విధంగా అయిన ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని, ఇది కేవలం రాజకీయ కక్షేనని ముమ్మాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వ కుట్రేనని అన్నారు. కెటిఆర్ పై ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే వ్యక్తి గతంగా అక్రమ కేసులు పెడ్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేటీఆర్ పై ఎన్ని ఆరోపణలు చేసిన భయపడే ప్రసక్తే లేదని భరత్ రెడ్డి అన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం

**ఊరేగింపుగా శబరిమలై**

**బయలుదేరిన మాలాధారణ భక్తులు**

గణపురం జనవరి 8 ప్రభాతవార్త

అయ్యప్ప నామస్మరణతో బుధవారం గణపురం మార్మోగిపోయింది అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముల్లు కట్టుకొని మకర జ్యోతి దర్శనానికి శబరిమల బయలుదేరి వెళ్లారు. ఉదయం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వరంగల్ కు చెందిన కరుణాకర్ గురు స్వామి చేతుల మీదుగా ఇరుముల్లు కట్టుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గణపురం మండల కేంద్రానికి చెందిన మార్క భద్రక్క, రమేష్ గౌడ్ దంపతుల కుమారుడు మార్క సాయి గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. భిక్ష కార్యక్రమం అనంతరం డీజే ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు వెంటరాగా ఇరుముల్లు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ పొలిమేరల వరకు తరలి వెళ్లారు. శబరిమల వెళుతున్న 25 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు కుటుంబ సభ్యులు, బంధువులు ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు యామ సుధీర్, మామిండ్ల కృష్ణస్వామి గౌడ్ మామిండ్ల మోహన్ గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ స్వాములు ఆవుల కిరణ్ పటేల్ సూర్యదేవర కార్తిక్, మార్క సాయి గౌడ్, లావుడ్య వినోద్, తాళ్లపల్లి హర్షవర్ధన్ గౌడ్, తిప్పని కుశాల్ గౌడ్, చెలుమల్ల ప్రవీణ్, పబ్బ రాకేష్, దుర్గం రోహిత్ తదితరులు ఉన్నారు.



## పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**కమలాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

భూపాలపల్లి రూరల్, జనవరి 8, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులు రూ.50 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనంతరం గ్రామస్తులు వారి వ్యవసాయ పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డు అభివృద్ధి చేయాలని అడగ్గా, రూ.20 లక్షలతో కమలాపూర్ నుండి పెద్దాపూర్ కు వెళ్ళే మట్టి రోడ్డును అభివృద్ధి చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని పీఆర్ ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు.

## మార్కెట్ చైర్పర్సన్ శ్రీదేవికి ఘన సన్మానం.

చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త :



కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలుగా రెండో వ సారి ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ మండల నాయకులు ఆమె ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గతంలో గుమ్మడి శ్రీదేవి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. అత్యధిక సంఖ్యలో మహిళలను పార్టీలో భాగస్వామ్యం చేసి, సభ్యత్వాలలో ముందంజలో నిలిచారు. ఆమె సేవలను గుర్తించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమించారు. జిల్లా కమిటీ మహిళా విభాగంలో పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన ఆమె సేవలను గుర్తించిన రాష్ట్ర, జిల్లా నాయకులు తిరిగి రెండవసారి మహిళా అధ్యక్షురాలుగా నియమిస్తూ పట్టం కట్టారు. తనపై అధిష్టానం కురిపించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షుడు కుమార్, జిల్లా, మండల నాయకులు పర్లపల్లి కుమార్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు చిలుముల రాజమౌళి, దెబ్బెట రమేష్, రవి శనిగరపు మొగిలి, రాజ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 8 ప్రభాతవార్త:



చిట్యాల మండల కేంద్రంలో ఎంఈఓ, టి ఎస్ యూ టి ఎఫ్ సంఘ బాధ్యులు, ఉపాధ్యాయుల సమక్షంలో టీఎస్ యుటిఎఫ్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పెద్దపల్లి యోగేంద్ర చారి మండలం లోని ఉపాధ్యాయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని, ఇప్పటివరకు ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లులన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు.స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు స్థానికత కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాముకుంట్ల తిరుపతయ్య, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి బండారి సదయ్య, ఉపాధ్యాయులు బోడ అనిల్ కుమార్, ఎం నవత, కోశాధికారి ఎస్ చిరంజీవి, సంఘ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కర్కపల్లి సబ్బిడికుంట పనులను ప్రారంభించాలి

**మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

గణపురం జనవరి 8 ప్రభాత వార్త



జిల్లాలో 2023 జులై నెలలో కురిసిన భారీ వర్షాలకు గణపురం మండలం కర్కపల్లిలో పూర్తిగా దెబ్బతిన్న సబ్బిడికుంట (ఉడుగుల కుంట) పనులను ప్రారంభించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సబ్బిడికుంట కొట్టుకపోయి 20 నెలలు అవుతోందని గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిధులు కేటాయించినా ఇప్పటివరకు మరమత్తులు చేయకపోవడం దారుణమన్నారు రైతులపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు సరికాదని, సుమారు 80 లక్షల రూపాయల నిధులతో టెండర్ అయినప్పటికి పనులు ప్రారంభించడంలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బుధవారం హైద్రాబాద్ నుండి మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలసి ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సాధికారత సాదిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడుతాయన్నారు. అందుకు గాను అందివస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మద్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలోనే మహిళలకు పెద్దఎత్తున వడ్డిలేని



రుణాలు తెస్తున్నామన్నారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాలు భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించి త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని తెలిపారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో 150ఎకరాలకు తగ్గకుండా సేకరించాల్సి ఉంటుందన్నారు. ఆ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బ్రతికే అవకాశం ఉంటుందన్నారు. రెడ్కో ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్యరహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, డిఎఫ్ఓ విశాల్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్రాజు, విద్యుత్శాఖ ఎస్.ఈ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేసిరామ్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## బిజెపి విధానాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య**

**మహబూబోద్ టౌన్,,జనవరి8,ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. బుధవారం ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలను విడగొట్టేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. కారోరేట్లకు లక్షల ప్రభుత్వ సొమ్మును దొచిపెడుతుందన్నారు. ఇప్పుడు దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఉనికిని, ప్రత్యేక అధికారాలను పొగొట్టడానికి తప్ప నిజంగా దేశానికి ఉపయోగం లేదన్నారు. అదాని సోలార్ విద్యుత్ కొనుగోలు విషయంలో సుమారు 2500కోట్లు లంచాలు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు అయిందని ఆ కేసు నుండి అతన్ని రక్షించాలని బిజెపి చేస్తున్న ప్రయత్నం సిగ్గుచేటన్నారు. అదానిపై చర్చను పార్లమెంట్లో జరుగకుండా అంబేద్కర్ను అవమానించారని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, అలువాల వీరయ్య, శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఒత్తిడితో విద్యలో రాణించలేరు

**మహబూబాబాద్ రూరల్,జనవరి8,ప్రభాతవార్త:**




మానసిక ఒత్తిడితో విద్యలో రాణించలేరని హార్ట్ఫుల్నెస్ ఎడ్యుకేషన్ ప్రొగ్రామ్స్ సంస్థ ట్రైనర్ రావుల యాదగిరి అన్నారు. బుధవారం స్థానిక బాలికల కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆందోళనకు, ఒత్తిడికి గురవుతూ జీవితంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి విద్యార్థి మానసిక ఒత్తిడి ఉన్నట్లైతే ఏది సాదించలేరని అనాన్రు. పరీక్షల భయం, సెలబస్ భయం, ఇతరులతో పోల్చడం, అవహేళనకు గురవడం తదితర భయాలు తొలిగి పోవాలంటే మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. మనసుకు ప్రశాంతత రావడం కోసం మెడిటేషన్ అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తి ఆలోచనలు రెండు విధాలుగా ఉంటాయని ఒకటి మంచి ఆలోచన, రెండు చెడు ఆలోచన. ప్రతినిత్యం మన మెదడుకు ఎలాంటి ఆలోచన కలిగిన విత్తనాలు నాటుతామో అలాంటి ఫలితమే ఉధ్బవిస్తుందని అన్నారు. సంతోషంగా ఉండే విధంగా మన ప్రయత్నం, మన అలవాట్లు నడవడిక ఏర్పర్చుకోవాలని అప్పుడే పరిపూర్ణ వ్యక్తులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంసి కుమార్, స్వాతి, పర్వీన్, సాదిక్అలీ, రవికిరణ్, శ్రీనివాస్, కిరణ్, సురేందర్, నవీన్, రియాజ్, నాగేశ్వరరావు, సరిత, భార్గవి, సృజన, అప్రోజ్, శ్రావణ్, యాకయ్య, రమేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ, కళావతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-బయ్యారం ఎస్సై తిరుపతి**

**బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. బుధవారం జెడ్పిహెచ్ఎస్ కొత్తపేట స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సెల్ఫోన్కు వచ్చే లింక్స్ ఎవరు కూడా ఓపెన్ చేయవద్దన్నారు. తెలియని నెంబర్స్ నుండి ఫోన్ వస్తే లిఫ్ట్చెయొద్దని, పోలీస్ యూనిఫాంతో వీడియోకాల్స్ వస్తే స్పందించొద్దని, విచారణ పేరుతో బెదిరిస్తే ఆందోళన చెందవద్దన్నారు. కంగారుపడి ఎవరు కూడా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు ఇవ్వొద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.



## కొనసాగుతున్న ఏఐసిసి శిక్షణా తరగతులు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి8,ప్రభాతవార్త:**



తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్లో జరుగుతున్న శిక్షణతరగతులు బుధవారానికి నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ట్రైకార్ జనరల్ మేనేజర్ సీతారంనాయక్ మాట్లాడుతూ గత 50సంవత్సరాల క్రితం గిరిజనులు అటవీ ఉత్పత్తులైన పండ్లు, కాయలు, వనమూలికలు, తేనె, చింతపండు, కందమూలాలను సేకరించి వాటి ద్వారా కుటుంబ పోషణ జరిగేదన్నారు. తర్వాత వ్యవసాయం వైపు మొగ్గి వ్యవసాయాన్ని తమ వృత్తిగా స్వీకరించారని అడవి భూములకై తమ హక్కులను సాదించుకోవడం కోసం జరిగిన పోరాటాన్ని గుర్తించిన నాటి ప్రధాని ఇందిరాగాంధీ తెలంగాణ ప్రాంతంలోని లంబాడి గిరిజనులను ఎస్టిజాబితాలో చేర్చి వారి భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. నేటి ప్రభుత్వాలు అభివృద్ధి పేరిట గిరిజనుల భూములను లాక్కొవడం జరుగుతుందన్నారు. మన గిరిజనుల భూములను కాపాడుకోవాలంటే పార్టీలకు అతీతంగా గిరిజన జాతి సంఘటితమై జాతి హక్కుల కోసం కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నుండి టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్నాయక్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు బోడ రవినాయక్, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్నాయక్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**బయ్యారం,జనవరి8,ప్రభాతవార్త:**



మండలంలోని సింగారం పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రవీందర్, వెంకన్న, బిచ్చ, వెంకన్నలను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రచారి, జికె పేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భద్రునాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రవీందర్నాయక్, మండల అధ్యక్షులు బావ్సింగ్, పిఆర్టియు మండల అధ్యక్షుడు మోహన్నాయక్, ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్, యుటిఎఫ్ వెంకన్న, ఎటిఎఫ్ రవికుమార్, టిపిటిఎఫ్ నాయకులు, గ్రామపెద్దలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించాలి

**-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయిచరణ్**

**మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్లు ఎం.సాయిచరణ్, వెంకటరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక వర్సటైల్ స్కూల్లో పిల్లలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ను అనుసరించడం, జీబ్రాక్రాసింగ్లను వినియోగించాలన్నారు. రోడ్డు ప్రమాధాలు నివారించేందుకు ప్రతి ఒక్క వాహనదారు సీటుబెల్ట్, హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. శీతాకాలం, వర్షాకాంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 15నుండి ఫిబ్రవరి 14వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

**మరిపెడ,జనవరి8,ప్రభాతవార్త:**



మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించి అంకితభావంతో పనిచేయాలని మరిపెడ మండల పంచాయతీ అధికారి ధరావత్ సోమ్లాల్నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలంచారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిరిక దిశా నిర్ధేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట గ్రామంపాచయతీ కార్యదర్శి, కారోబార్, సిబ్బంది ఉన్నారు.

## నూతన ఎలక్ట్రిక్ బస్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

*కాళేశ్వరం, జనవరి 8, (ప్రభాతవార్త)*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వరంగల్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివాస రెడ్డి, మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు యువ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, పాల్గొన్నారు ఎలక్ట్రిక్ బస్సు వివరాల విషయమై వరంగల్ డిపో మేనేజర్ జ్యోత్స్న ని వివరణ అడగగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ డిపోకు 135 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టారని అందులో భాగంగానే వరంగల్ నుండి కాళేశ్వరం వరకు బుధవారం నుండి రెండు ఎలక్ట్రిక్ బస్సులు నడిపిస్తామని తెలిపారు నూతన ఎలక్ట్రిక్ బస్సులు ప్రతి రెండు గంటలకు ఒక సారి చార్జింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు తెలంగాణలోని మహిళలకు మహాలక్ష్మి పథకం ఈ బస్సులకు వర్తిస్తుందని పురుషులకు కాళేశ్వరం నుండి వరంగల్ వరకు 190 రూపాయల ఎక్స్‌ప్రెస్ ధర నిర్ణయించామని తెలిపారు దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కలిగిన కాళేశ్వరం గ్రామానికి ఎలక్ట్రిక్ బస్సు రావడం వల్ల ప్రయాణికులకు ప్రయాణం సులువుగా ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .

## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మహాముత్తారం, జనవరి 8, (ప్రభాతవార్త)*



పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌లను మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు ముందంజలో ఉండి ఎన్నో జీఓలు తెచ్చిన ఘనత వారికే దక్కిందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ములుగుపల్లి ఉన్నత పాఠశాల, మీనాజీపేట ఉన్నత పాఠశాల, కస్తూరిబా విద్యాలయం, మహాముత్తారం ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాల పెగడపల్లి, మాదారం, మోడల్ స్కూల్ దొబ్బలపాడులలో క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్య రవి నాయక్, కార్యదర్శులు అజ్మీరా రవీందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కుసుమ కృష్ణ మోహన్, కామిడి సతీష్ రెడ్డి, సంతోష్ బాబు, ఉపాధ్యక్షులు కడారి జయ మధుకర్ రావు, పల్నాటి సాంభయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేంద్ర ప్రసాద్, పాపయ్య, రమేష్, జ్యోతి, హన్మంతు, గీతా రెడ్డి, సతీష్ రెడ్డి, రాజబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరులకు ఎస్సై దంపతుల భిక్ష

**-ఆలయంలో ఎస్సై అభినవ్ దంపతుల ప్రత్యేక పూజలు**

*కాటారం, జనవరి 8, (ప్రభాతవార్త)*



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్ దంపతులు అయ్యప్ప దీక్షా పరులకు అన్నప్రసాద భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకముందు ఎస్సై అభినవ్ దంపతులు కుటుంబ సమేతంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్సై అభినవ్ కుటుంబ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు మాదిగ దండోరా రథయాత్ర

**-లక్ష డప్పులు వేల గొంతుకల రథయాత్ర**

**-వర్గీకరణ వ్యతిరేకులు ఖబర్దార్..**

**-రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలి**

*కాటారం, జనవరి 8, (ప్రభాతవార్త)*



కాటారం మండలంలో రెండో రోజు మాదిగల కళాకారుల రథయాత్ర కాటారం నుండి కొనసాగుతూ అంబేద్కర్ విగ్రహం ముందు ఆటపాటలతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖులకు దడ పుట్టేలా సాగిన ఈయాత్రను మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ అధ్యక్షతన సాగిన దండోరా రథయాత్ర లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా కళాకారులకు స్వాగతం పలుకుతూ సాగిన లక్ష డప్పులు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ పాల్గొని దేశంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలని సదుద్దేశ్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ కల్పిస్తూ రిజర్వేషన్లు కొందరు సంపన్న వర్గాలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, ఇలా కాకుండా 59కులాలకు సమన్యాయం జరగాలని మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేస్తుంటే ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో ఉన్నదని మభ్యపెట్టి కాలం గడుపుతున్న సమయంలో ఆగష్టు 1వ తేదీన సుప్రీం కోర్టు ఎస్సీల వర్గీకరణ సమన్యాయమని రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకునే వెలువడిన మరుక్షణమే రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్ట మొదటిగా వర్గీకరణ చేస్తానని మాట తప్పి మోసం చేశారని, ఇకమీదట రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమీషన్ పేరుతో కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని చావు డప్పు కొట్టకముందే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి యాత్రకు సంఘీభావం తెలుపుతూ వర్గీకరణ అనే అంశం న్యాయబద్ధమని మాదిగలకు బిజేపి ప్రభుత్వం అండదంగా ఉంటూ వర్గీకరణ మద్దతుగా ప్రభుత్వానికి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాట్లాడుతూ..వర్గీకరణకు మాదిగ ఎమ్మెల్యేలు, ఎంపీలు అండగా ఉండి అతి త్వరలో వర్గీకరణను చేసే విధంగా ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి బిజేపి వర్గీకరణకు మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు గాజుల భిక్షపతి మాదిగ, బొల్లి బాపు, మహదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, కాటారం మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య మాదిగ, పుట్టపర్తి శ్రీనివాస్ ఆమదిగ, మంతెన సతీష్ మాదిగ, చంద్రయ్య మాదిగ, మంతెన శ్రీధర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీను మాదిగ, రాజబాబు, చీపెల్లి చిన్ని మాదిగ, గద్దల మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కాటారం మిని స్టేడియం కలగానే మిగిలిస్తారా..!

**-బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**

*కాటారం, జనవరి 8, (ప్రభాతవార్త)*

కాటారం మిని స్టేడియం కలగానే మిగిలిస్తారా అని బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, నాయకులు నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రావణ్‌లు ప్రశ్నించారు. బుధవారం వారు మాట్లాడుతూ..చేతిలో ఉన్న తిమ్మనకుంటను జారవిడుచుకొని ఆకాశం వైపు బిక్క మొఖం చూడడం ఎందుకని అన్నారు. ఇండోర్ స్టేడియం, మినీ స్టేడియం స్థలం కోసం అన్వేషిస్తున్నామని ప్రగల్భాలు పలకడం ఎందుకని అన్నారు. కాటారం మండలకేంద్రంలో ఒక సబ్ డివిజన్ కేంద్రమే కాదని, కాబోయే నియోజకవర్గం కేంద్రం కూడా అని అన్నారు. మండలకేంద్రంలో ఒక కిలోమీటర్ పరిధిలో 5ఎకరాల స్థలం ఎక్కడ కూడా దొరకదని అన్నారు. మినీ స్టేడియం కాటారం మండల ప్రజల కళ అని దానిని నాశనం చేయవద్దని అన్నారు.



# తొర్రూరు వార్త

## 108లో ప్రసవం తల్లిబిడ్డ క్షేమం

*నర్సింహులపేట,జనవరి 9, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని బిసి కాలనీ ప్రాంతం నుండి పురిటి నొప్పులతో వస్తున్నారని స్థానిక 108వాహనంకు సమాచారం అందించడంతో స్పందించిన సిబ్బంది హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక పరీక్షలు నిర్వహించి కవల పిల్లలున్నారని గుర్తించి పేషంట్‌ను జాగ్రత్తగా అంబులెన్సులోకి తీసుకుని మహబాద్ ఏరియా అస్పటల్‌కు బయల్దేరారు.మార్గ మధ్యలో శ్రీలక్ష్మికి పురటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్సు నిలిపివేసి సిబ్బంది ఓ పాపకు సుఖ ప్రసవం చేశారు.కాగ 108సిబ్బంది ఈఎంటిఎచ్ దయాకర్,పైలెట్ బూర్గుల రమేష్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

*నర్సింహులపేట,జనవరి 9, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలో సోమవారం పట్టపగలు చోరి జరుగడంతో బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు స్పందించి 24గంటల వ్యవదిలో ఛోరికి సంబందించిన నిందితున్ని పట్టుకుని రూ.17లక్షల విలువైన బంగారు,వెండి అభరణాలతో పాటు నగదు కూడ స్వాధీనం చేసుకోవడంతో జిల్లా ఎస్పీ పోలీసుల పనితీరును అభినందించారు. సిసిఎస్ సిఐ హతిరాం,ఎస్సై తహర్‌బాబా,స్థానిక ఎస్సై సురేష్‌ను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులను అందజేయడం పట్ల మండల ప్రజలు పోలీసుల పనితీరును అభినందిస్తున్నారు.

## నేడు ఉపాధి హామీ సోషల్ ఆడిట్ ప్రజావేది

*మల్హర్ రావు, డిసెంబర్ 8, (ప్రభాతవార్త)*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో శ్యాంసుందర్, ఏపీవో గిరి హరీష్ తెలిపారు. ప్రజా వేదిక కార్యక్రమంలో వివిధ స్థాయిల అధికారులు మరియు వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొంటారని సంవత్సర కాలం యొక్క ప్రగతి నివేదిక వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఏపీవో కోరారు.

## దుక్కిటేద్దును ఢీకొన్న ఇసుక లారీ

*కాళేశ్వరం, జనవరి 8, (ప్రభాతవార్త)*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ఇనుముల బాపు అనే రైతుకు చెందిన సుమారు 50 వేయిల విలువ గల దుక్కిటేద్దును గుర్తు తెలియని ఇసుక లారీ మంగళవారం ఢీ కొనడంతో దుక్కిటేద్దు వెనుక రెండు కాళ్ళు విరిగిపోయాయి చలించిన రైతు కాలనీ వాసులతో పలుగుల రోడ్డుపై బైటయించి లారీలను ఆపి సుమారు 3 గంటల పాటు నిరసన తెలిపారు విషయం తెలుసుకున్న కాళేశ్వరం ఎస్సై చక్రపాణి సంఘటన స్థలానికి చేరుకొని టిజీ ఎండీసీ పిఓ శ్రీ రాములు తో మాట్లాడి నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇవ్వడం తో రైతులు నిరసన విరమించారు ఈ కార్యక్రమంలో ఇనుముల రాములు, మంగాయి లక్ష్మణ్, పెద్ది కిరణ్, సయ్యద్ ఇమ్రాన్, ఇనుముల వెంకటేష్, మంగాయి శ్రీనివాస్,ఇనుముల శేఖర్,పెద్ది ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## భాష మృతదేహాన్ని మహబూబాబాద్ మార్చురీ కి తరలింపు

*కొత్తగూడ జనవరి 8 ప్రభాతవార్త :*

గత 10 సంవత్సరాల క్రితం పొంగులూరు మండలం ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి గుంజి వెంకయ్య తండ్రి పేరు: కోటయ్య, వయసు 60 సంవత్సరాలు, అను వ్యక్తి జీవనోపాధి కోసమై తన కుటుంబంతో పాటు కొత్తగూడకు వచ్చి మేస్త్రి పని చేసుకుని బతుకు తుండగా, సుమారు ఒక సంవత్సరం క్రితం భాష అనే వ్యక్తి వెంకయ్య వద్దకు వచ్చి కూలీలతో పాటు పని చేస్తూ వెంకయ్య వద్ద ఉన్నాడు, ఎక్కడ నుండి వచ్చావు ఏ ఊరు అని వెంకయ్య, భాషను పలుమార్లు అడిగినా కూడా తన వివరాలను ఎప్పుడూ చెప్పలేదు. ఈ క్రమంలో గత మూడు నెలల క్రితం భాష ఎవరికీ చెప్పకుండా వెంకయ్య ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. నిన్న అనగా 07.01. 2025 నా సాయంత్రం సమయంలో నర్సంపేట నుండి ఒక మేస్త్రి, వెంకయ్యకు ఫోన్ చేసి భాష ఆరోగ్యం బాగాలేదని తాగుడుకు బానిసైనాడని హాస్పిటల్లో అడ్మిట్ చేద్దామంటే తనకు తెలిసిన వారే ఉండాలని చెప్పగా రాత్రి సమయం కావడంతో వెంకయ్య తెల్లవారి వస్తానని చెప్పినాడు. ఈరోజు అనగా 08.01.2025 రోజున ఉదయం 5 గంటలకు వెంకయ్య ఇంటి ముందర ఎవరో తనకు తాను మాట్లాడుకుంటున్నట్టుగా శబ్దం వినపడగా వెంకయ్య భార్య బయటకు వచ్చి చూసేసరికి, భాష తనలో తాను మాట్లాడుకుంటూ మంచినీళ్లు కావాలని అడగగా వెంకయ్య భార్య మంచినీళ్లు ఇచ్చి వెంకయ్యకు చెప్పగా వెంకయ్య వచ్చి చూసేసరికి భాష చనిపోయి ఉన్నాడు. భాషా తాగుడుకు బానిసై తన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి అనారోగ్యం వల్ల మరణించినాడు. భాషా వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది అనే విషయమై వెంకయ్య కొత్తగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కుశ కుమార్ బుధవారం కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించిన అనంతరం అట్టి మృతదేహాన్ని మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ నందు ఉంచబడినదని,కావున అట్టి మృతదేహాన్ని సంబంధించిన బంధువులు గాని తోబుట్టువులు గాని ఎవరైనా గుర్తించినచో కొత్తగూడ ఎస్సై ఫోన్ నెంబర్ 8712656964 నందు సంప్రదించగలరు

## ఏజెన్సీ పాఠశాలల లోని పోస్ట్ లను మైదాన ప్రాంతం కు తర్లించే కుట్రలను మానుకోవాలి

### తుడుందెబ్బ

*కొత్తగూడ జనవరి 8 ప్రభాత వార్త :*

మహబూబాబాద్ జిల్లా లోని ఏజెన్సీ గిర్జన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల లోని కొంతమంది స్వార్థం కోసం కత్తగూడ,గంగారం మండలాల ల్లో ఉండబడిన సాధిరెడ్డి పల్లి,కామారం,మడగూడ పాఠశాల ల నుండి స్కూల్ అసిస్టెంట్ స్థాయి పోస్ట్ లను మైదాన ప్రాంతం అయినటువంటి మహ బూబాబాద్ జిల్లా కేంద్రం లోని పాఠశాలలకు తర్లించుక పోయేందుకు



గిర్జన సంక్షేమ కమీషనర్ కు గుట్టు చప్పుడు కాకుండ పోస్టులు తర్లింపు కోసం లేఖ రాయడం విచారం అని కొంతమంది స్వార్థం కోసం ఇలాంటి కుయుక్తులు చేస్తున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కుట్రలను మానుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ హెచ్చరిస్తుంది గతంలో కూడ ఇదే తరహా గా కొంతమంది స్వార్థ పరులు ఈ కుట్రలను చేసి స్కూల్ అసిస్టెంట్ పోస్టులను తర్లించక పోయినా ఐటీడీఏ అధికారులు పట్టించు కున్న పాపాన పోలేదని ఇలాంటి సంఘటనలు గిర్జన సంక్షేమ శాఖ లో ఎన్నో ఉన్నాయని అదే తరహాలో ఇప్పుడు కూడ అలాంటి కుట్రలు జరుగు తున్నాయని దీని పై పివో గారు దృష్టి సారించి తక్షణమే ఆ ప్రక్రియను నిల్పి వేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఐటిడీఏ ఎదుట ఆందోళన చేపడుతామని ఏజెన్సీ ప్రాంత స్కూల్స్ నుండి టీచర్ పోస్టుల తరలింపు ను ఆడుకునేందుకు ఆదివాసి ఉద్యోగు లు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అప్రమత్తం అయి ఈ కుట్రలను ఎదుర్కొని ఏజెన్సీ పోస్ట్ లను కాపాడే విధంగా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని ఆగబోయిన రవి పిలుపునిచ్చారు,కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ్,కుంజ నర్సింగ రావు,అల్లెం జంపయ్య,ఈక విజయ్ కుమార్,సిద్దబోయిన జీవన్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో ఇల్లు దగ్ధం

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

విద్యుత్ ప్రమాదం సంభవించి ఓ పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని మట్టెవాడ గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు



తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పశువులకాపరి బిజ్జ సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు ఈ ప్రమాదంలో దగ్ధమైంది. ప్రతిరోజులాగే సత్యనారాయణ పశువులను తోలుకొని అడవిలోకి వెళ్లగా అతని భార్య కూడా కూలీ పనుల కోసం వెళ్లిందని, ఇంట్లో ఎవరులేని సమయంలో ఒక్కసారిగా పొగ వ్యాపించి మంటలు రావడంతో చుట్టుపక్కల వారు వెళ్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేసారన్నారు. ఇంటిలోని విద్యుత్ వైర్లు సరిగా లేని కారణంగా విద్యుత్‌షాక్ సంభవించి మంటలు లేచి ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో బట్టలతో పాటు బియ్యం, మంచాలు కాలిపోయినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని, నిరుపేదగా ఉన్న సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామవాసులు కోరుతున్నారు.

## దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

*గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయలేక ప్రజల దృష్టిని అటువైపు నుండి మరల్చేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబునాయక్ ఆరోపించారు. గూడూరులో



బుధవారం మాట్లాడుతూ బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నామన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలపై దాడులు చేయడమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి దాడులను చూస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయో లేవో కూడా తెలియని పరిస్థితి ఉందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు దాడి చేయాల్సింది బిజెపి కార్యాలయాలపైన కాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఆ పార్టీ పెద్దలను నిలదీసేందుకు దమ్ముంటే గాంధీభవన్ ముందు ధర్నా చేయాలని అన్నారు. నిజంగా ప్రజల పక్షాన ఉండే వారైతే సచివాలయాన్ని ముట్టడించండి తప్ప నిరంతరం ప్రజల పక్షాన ఉండే ప్రతిపక్షాలపై ప్రతాపం చూపడం కాదన్నారు. ఇలాంటి దాడులతో బిజెపి శ్రేణుల సహనాన్ని పరిక్షించవద్దన్నారు. గుండాలుగా వ్యవహరిస్తూ బిజెపి కార్యాలయంపై దాడులకు పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సమావేశంలో బిజెపి నాయకులు రాసమల్ల వెంకటేశ్వర్లు, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, నల్గొండ అనిల్, పుట్ట అయిలయ్య, కోరె అనిల్, చెల్పూరి రాజు, బానోతు శ్రీనివాస్, దేవీలాల్, పావని శ్రీనివాస్ పాల్గొన్నారు.




## చైనా మాంజా అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు : ఎఫ్ ఆర్ ఓ వజహత్

*కొత్తగూడ జనవరి 8 ప్రభాతవార్త :*

ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అటవీ శాఖ అధికారి వజహత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చైనా



మాంజా విక్రయాలపై షాపులలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజా తో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని,నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు.జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రాజేష్, బీట్ ఆఫీసర్లు అశోక్, రాకేష్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

*కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త*

వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ (విఐడిఎస్) ఆధ్వర్యంలో మండలంలోని అర్పనపల్లి గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న బ్యాంకు సేవలు, సైబర్ క్రైమ్స్, పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఎపివై, సుకన్య సమృద్ధి యోజన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఆర్‌బిఐ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎం వేణు, ఎం వీరన్న, పంచాయతి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వెంకన్న, సోమన్న, శ్రీను, వెంకటనర్సు, రమేష్, యాదమ్మ, వీరయ్య, శోభ, రమ పాల్గొన్నారు.




## 'వార్త' క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ

*కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త*

వార్త జాతీయదినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ ఎన్నో ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు ప్రత్యేక కథనాలు అందించడంలో వార్త పత్రిక ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇకముందు కూడా వార్త తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు విలేకరి సత్యనారాయణ పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలి..

**కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రభుత్వ బాలిక ఉన్నత లష్కర్ బజార్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఆమె పరిశీలించారు కిచెన్ షెడ్, త్రాగునీరు, టాయిలెట్స్ పరిశుభ్రతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి మరియు సరిపడు భోజనం అందించడం జరుగుతుందా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీమతి ఉమను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్‌లను పరిశీలించి సిలబస్ ప్రకారంగా పాఠాలను పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించేందుకుగాను ప్రణాళికతో కూడిన విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు తగు సూచనల చేయాలని ఆమె తెలిపారు ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించాలంటే ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరమని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రాంగణం ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ సూపరెంటెంట్ ఇంజనీర్ వెంకటరమణ తో కలిసి స్థల పరిశీలన ఏర్పాటు గావించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు





# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**వరంగల్ క్రైమ్, 8 జనవరి, ప్రభాతవార్త :**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ లోభాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు నర్సంపేట పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు. రోజు వారి కేసులతో పాటు గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చొరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు



వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు, ఈ తనీఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్ ,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి , మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో ఎం. విద్యలత



**శాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:**

శాయంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా జెడ్పీ సీ ఈ వో ఎం.విద్యలత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో రిజస్టర్లు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎంపీడీవోతో సహా అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాయంపేట మండలం గతంలో వరంగల్ జిల్లా జడ్పీలో ఉండేదని నూతనంగా హన్మకొండ జిల్లా జడ్పీలో ఇటీవల చేర్చారని పేర్కొన్నారు. అనంతరం తహరాపూర్ లోని నర్సరీని పరిశీలించారు. మొక్కలకు ఉదయం సాయంత్రం నీళ్లు పట్టించాలని నిర్వాహకులకు తెలిపారు.జూన్ నాటికి మొక్కలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జడ్పీ సీఈవో సిసి మానస, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఓ అనిత, తహరాపూర్ పంచాయతీ కార్యదర్శి కె. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో వాహనాల తనిఖీ

**గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త**

గూడూరులోని ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం సిఐ బాబురావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ తనిఖీల్లో ఈ మార్గంలో వెళ్లే వాహనాలను సోదా చేయడంతో పాటు డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహించారు. పత్రాలు పరిశీలించారు. వాహనాలు నడుపుతున్న వారికి బ్రీత్‌ఎనలైజర్ సహాయంతో టెస్టులు చేసారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. సిఐతో పాటు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



# సౌర శక్తి విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు భూములను గుర్తించాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి**



సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డిఆర్డీఏ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డిఆర్డీఏ అధికారు లు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున 17వ తేది వరకు పూర్తి నివేదికలు అందచేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు సుకుంటున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం ఉందని, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, ఇరిగేషన్ భూములను గుర్తించాలని తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయు ప్రక్రియ పూర్తి చేయాలని డిఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఎఈలు, డిఆర్డిఏ ఐపీఎంలు పాల్గొన్నారు.

# సోలార్ పవర్‌ప్లాంట్‌కు ఖాళీ స్థలాలను గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో సోలార్ పవర్‌ప్లాంట్, ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్‌షాపులు తదితర అంశాలపై బుధవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లాలో ఖాళీస్థలాలను గుర్తించాలని, మొత్తం జిల్లాలో గల77సబ్ స్టేషన్‌లలోని 2కి.మీల పరిధిలో 1మెగావాట్ కు 5ఎకరాల భూమిని గుర్తించాలని, ఈమేరకు మొత్తం 150ఎకరాల ఖాళీ భూములను గుర్తించాలని సూచించారు. అలాగే నీటిపారుదలశాఖ పరిధిలోగల ఖాళీస్థలాలను గుర్తించి మండల, గ్రామాల వారీగా ఎంతభూమి ఉంది అనే పూర్తివివరాలతో రేపటిలోగా నివేదిక సమర్పించాలని ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, నీటిపారుదల, విద్యుత్, అటవీశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి అన్ని మాడ్యూల్స్‌లోని ఏదైనా టెక్నికల్ సమస్యలు, ఉపయోగించే విధానంలో కలిగే సమస్యలు, మరింత అభివృద్ధికిగల సూచనలతో మండలాలవారీగా సమస్యలతో పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా కుల, జనన, ఆదాయపత్రాల జారీకి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రాన్ని వినియోగించుకునేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే అందుకు అనుగుణంగా పత్రాలజారీని వేగవంతం చేయాలని, గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 60వేల సీట్లకు గాను కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో బ్యానర్‌లను ఏర్పాటు చేయాలని వెల్లడించారు.అలాగే రేషన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, వాటిల్లోని రిజిస్టర్‌లను, రికార్డుల నిర్వహణను సక్రమంగా, నిత్యం పర్యవేక్షించాలని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ గూగుల్‌మీట్ లో నీటిపారుదల, విద్యుత్, అటవీ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం

నెక్కొండ, జనవరి, 8, ప్రభాతవార్త

విద్యార్థులకు చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని వైద్యాధికారి డా.అర్చన అన్నారు. మండలంలోని అలంకానిపేట ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దకోర్పోల్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాలికలను పరీక్షించి ముందులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత వహించాలన్నారు. తద్వారా ఆరోగనయవంతులుగా ఉండి చదువుల్లో రాణిస్తారన్నారు. ప్రస్తుతం హెచ్ఎంపివి వైరస్ వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ సునీత, సూపర్‌వైజర్ రమాదేవి, సిబ్బంది కరుణ, ఆశ కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల గెలుపు కోసం కృషి చేయాలి

ఖానాపురం, జనవరి 8, ప్రభాతవార్త

ముదిరాజ్ జాతి బిడ్డల గెలుపు కోసం ముదిరాజ్‌లు కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుదవారం మెపా పల్లె పల్లెకు పయనం అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని



బుదరావుపేటలో చాట్ల యాకన్న, అప్పాల మాల్సూర్ ముదిరాజ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ జనాభాలో ఉన్న ముదిరాజ్‌లు ఐక్యత లేకనే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నామని, ముదిరాజ్‌ల గెలుపు కోసం ముదిరాజ్‌లు కృషి చేయాలని, విద్య, ఉద్యోగ సాధికారత కోసం మెపాలో భాగస్వామ్యం కావాలని అన్నారు. చదువే అన్నిటికీ పరిష్కారం కావున ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ అమలు చేయాలని లేకుంటే ఉద్యమాలు చేయక తప్పదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బురావుపేట గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనిషి చాట్ల యాకన్న, బోనగిరి రాములు, మత్స్యశాఖ అధనయక్షులు అప్పాల మల్సూర్, ముదిరాజ్ సల్ల యాకన్న, బోనగిరి సురేష్, చాట్ల సారయ్య అల్లాడి అజయ్, చాట్ల రవి, ములకల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలి

చెన్నారావుపేట, జనవరి 8, ప్రభాతవార్త

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్దం కావాలని బాలికల విద్యాభివృద్ధి అధికారిని ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నతపాఠశాలను బుదవారం సందర్శించారు. పాఠశాలలో ఆదార్ తరహాలో చేపట్టిన అపార (ఆటోమెటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిష్టర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా భయాన్ని వీడాలన్నారు. పోటీతత్వాన్ని అలవర్చుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే ఈ ఆపార్ నమోదు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలనన్నారు. ఈ కార్డుతో కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లబెల్లి, జనవరి 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి, పిఆర్‌టియు



తెలంగాణ క్యాలెండర్‌ను బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడివో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు చొరవ చూపడంతో పాటు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ జిల్లా అధ్యక్షురాలు కొలిపాక సంగీత, మండల అధ్యక్ష కార్యదర్శులు దస్రు, శోభారాణి, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు రమేష్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువత మద్యానికి బానిసవ్వద్దు

### -నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్

### -మంగళవారిపేటలో కార్టన్‌సర్చ్

ఖానాపురం, జనవరి 8, ప్రభాతవార్త

దేశ భవిష్యత్ యువత చేతిల్లోనే ఉందని అలాంటి యువత మద్యానికి బానిసై వారి బంగారు భవిష్యత్‌ను నాషనం చేసుకోవద్దనం నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలో బుదవారం పోలీసుల ఆధ్వర్యంలో కార్టన్ సర్చ్‌ను నిర్వహించారు. ఈ



సర్చ్‌లో భాగంగా 8500 రూపాయల మధ్యాన్ని, 3వేల రూపాయల గుట్కా ప్యాకెట్లను, 5లీటర్ల గుడుంబా, 150 లీటర్ల బెల్లం పానకంను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగితే మన కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్టు తప్పకుండా ధరించాలని అన్నారు. సోషల్ మీడియా సైబర్ క్రైమ్ పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులు ఎరవైనా ఫోన్ చేసినట్లయితే వారికి ఓటీపీ లాంటివి చెప్పకుండా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి సీఐ సాయిరమణ, నెక్కొండ సీఐ చంద్రమోహన్, ఖానాపురం ఎస్ఐ రఘుపతితో పాటు డివిజన్ ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది ఈ సర్చ్‌లో పాల్గొన్నారు

## అనుమానస్పదంగా తిరుగుతున్న మహిళలు బైండోవర్

ఖానాపురం, జనవరి 8, ప్రభాతవార్త

గ్రామాలలో చెత్త ఏరుకుంటు అనుమానస్పదంగా కనిపించిన ముగ్గుర మహిళలను మండలంలోని ముచ్చింపుల గ్రామస్తులు పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించగా వారిని తహసీల్దార్‌కు బైండోవర్ చేసిన సంఘటన బుదవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని ముచ్చింపుల గ్రామంలో చెత్తకాగితాలు ఏరుకోవడంతో పాటు ఇంటిముందే ఉన్న బిందెలు, బక్కిట్లు, గిన్నెలను తీసుకెళ్తూ అనుమానస్పదంగా ముగ్గురు మహిళలు తప్పతాగి కనిపించడంతో అది గమణించడంతో అది గమణించిన గ్రామస్తులు వారిని పట్టుకొని స్థానిక పోలీస్టేషన్‌కు ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి తహసీలానదర్ ముప్పుకృష్ణకు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ వీ.గోవర్ధన్ పేర్కొన్నారు. మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని లయన్స్‌క్లబ్ జిల్లా రెండవ ఉప గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో బుదవారం తౌజండ్ పిల్లర్




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరికిషన్‌రెడ్డి సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పరీక్షల ఫ్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. పదో తరగతి విద్యార్థులు ఈ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఇలాంటి లయన్స్‌క్లబ్‌లను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిలక్ష్మి, లయన్స్‌క్లబ్ మెంబర్ సొప్పరి సోమయ్య, వేణు, ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీను, గీత, సుమలత, సుజిత్, మాధవరావు, కమల, మాధవి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

## గుజ్జుల రాజ్‌కుమార్‌కు జాతీయ యువజన పురస్కారం

దుగ్గొండి, జనవరి 8, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్యలో ఏపీఎంగా గుజ్జుల రాజ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉండి అనునిత్యం సేవలందించిన రాజ్‌కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర



యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన మహోత్సవం సికింద్రాబాద్‌లోని యూత్ హాస్టల్ ప్రాంగణంలో గుజ్జుల రాజ్‌కుమార్‌కు యువజన సర్వీసుల పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి స్మిత్‌సబర్వాల్ ఐఏఎస్ చేతుల మీదుగా జాతీయ యువజన పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవ త్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అం తర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో జరిగే సదస్సులకు హాజరవుతూ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటిన సందర్భంగా జాతీయ యువ జన పుస్కారాన్ని అందుకున్నారన్నారు. ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సేవల శాఖ డైరెక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఐఏఎస్ పాల్గొన్నారు.

## ఆధార్ సేవా శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలి

నల్లబెల్లి, జనవరి 8, ప్రభాతవార్త

ఈ నెల 8 నుండి 17వ తేది వరకు మండల ప్రజల సౌకర్యార్ధం వారి ఆధార్ కార్డులోని తప్పిదాలను సరిచేసుకునేందుకు సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆధార్ సేవా శిబిరాన్ని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో బుదవారం ప్రారంభించినట్లు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు.



## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం: ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి..

*ప్రభాతవార్త సుబేదారి: హన్మకొండ జిల్లా :08*

సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్




హంటర్ రోడ్ లోని గిబిలీజూబిలీ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి గారు ...అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ఫ్రీ నంబర్కు డయల్ చేయాలన్నారు... విద్యార్థినిలు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో గిబిలీజూబిలీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులు బాగా చదవాలి పాఠశాల మరియు తల్లిదండ్రుల పేరు నిలపాలి

**లయన్స్ క్లబ్ జిల్లా రెండవ ఉపగవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి.**

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం )జనవరి 8 :*

దుగ్గొండి మండలంలోని నాచనపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు థౌజండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ హరికిషన్ రెడ్డి సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్లు అందజేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో




ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా రెండవ ఉపగవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతు స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని విద్యార్థులు కష్టపడి చదివి 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. క్లబ్ అధ్యక్షులు లయన్ చొప్పరి సోమయ్య మాట్లాడుతు క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాలలో అవసరార్థులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత లయన్ పరికిపండ్ల వేణు మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో విజయం సాధించాలని అనేక మెలకువలను విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీను, గీత, సుమలత ,సుధీర్, మాధవరావు ,కమల, మాధవి,వెంకన్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ విఫలం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్**

*పరకాల జనవరి 8 (ప్రభాత వార్త )*

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల పురపాలక సంఘం 21 వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ అన్నారు.



హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంపై జయంత్ లాల్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన కాస్తా ప్రజారోధనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి పాతేస్తారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. పోలీసులు బీజేపీ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

## పేరుకే ప్రయాణికుల ప్రాంగణం. సౌకర్యాలు నిల్.

**శాయంపేట దళిత సంఘ అధ్యక్షుడు మారపల్లి సుధాకర్.**

*శాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:*

శాయంపేట ప్రయాణికుల ప్రాంగణం పేరుకేనని సౌకర్యాలు మాత్రం నిల్లనీ దళిత సంఘ మండల అధ్యక్షుడు మరపల్లి సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణాన్ని పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ తొలి సభాపతి మాజీ స్పీకర్ సిరికొండ



మధుసూదనాచారి హయాంలో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టారని వెల్లడించారు. కానీ ఇప్పుడు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుందని పేర్కొన్నారు.మండలానికి పలు గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం వచ్చినప్పుడు ప్రాంగణంలోని మరుగుదొడ్ల చూసి అసహ్యించుకుంటున్నారని వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల ప్రాంగణ మరుగుదొడ్లలో సౌకర్యాలు ఏర్పరిచి వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో ఎం. విద్యలత.

*శాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:*

శాయంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని హన్మకొండ జిల్లా జెడ్పీ సీ ఈ వో ఎం.విద్యలత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో రిజిస్టర్లు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎంపీడీవోతో సహా అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శాయంపేట మండలం గతంలో వరంగల్ జిల్లా జడ్పీలో ఉండేదని నూతనంగా హన్మకొండ జిల్లా జడ్పీలో ఇటీవల చేర్చారని పేర్కొన్నారు.అనంతరం తహరాపూర్ లోని నర్సరీని పరిశీలించారు. మొక్కలకు ఉదయం సాయంత్రం నీళ్లు పట్టించాలని నిర్వాహకులకు తెలిపారు.జూన్ నాటికి మొక్కలను సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా జడ్పీ సీఈవో సిసి మానస, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఓ అనిత, తహరాపూర్ పంచాయతీ కార్యదర్శి కె. అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన సీఐ, ఎస్ఐ

*శాయంపేట, జనవరి 8, ప్రభాతవార్త:*

శాయంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బాల్నె



తిలక్ బాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. బుధవారం పరకాల రూరల్ సిఐ పి రంజిత్ రావు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ తిలక్ బాబు ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పోలీసుల సేవలు ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, ట్రైనింగ్ ప్రోహిబ్రేషన్ ఉమెన్ ఎస్సై భాగ్యశ్రీ ఉన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ఆన్ లైన్ మేసేజ్ లను నమ్మకూడదు.**

**ఫోన్ లలో వచ్చే ఓ టి పిలని ఎవ్వరితో షేర్ చేయకుండదు.**

**వర్ధన్నపేట ఏసిపి నరసయ్య**

*వ్యర్ధన్నపేట, జనవరి 8, ప్రభాత వార్త:*

వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల సమాజంలో ప్రబలుతున్న సైబర్ క్రైమ్ నేరాలపై బుధవారం ఏసిపి అంబటి నరసయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట పోలీసులు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఏసీపి నరసయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే కార్యక్రమాన్ని సైబర్ దివాస్ కార్యక్రమము అని అంటారన్నారు. మీరు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని, ఫోన్ వాడకాన్ని తగ్గించుకుని అందులో వచ్చే సైబర్ మెసేజ్లను ఓపెన్ చేయకుండా, వారు పంపించే ఓటీపీలను ఎవరితో షేర్ చేయకూడదు అన్నారు. మనసుని మనకు అనుగుణంగా మలుచుకుని ఎలాంటి చెడు అలవాట్లను అలవర్చుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంట జిల్లా ఎన్సిసి క్యాడర్ అధికారి, ఎస్సైలు భుక్య చందర్, రాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు భద్రత అవగాహన సదస్సు

**హనుమకొండ పోలీస్ ఎస్ఐ కె. సతీష్**


*జనవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

బుధవారం నాడు ఉదయం రోడ్డు భద్రత మాస ఉత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్లకు హనంకొండ బస్ స్టేషన్ నందు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఆటో డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని, మద్యపానం సేవించి ఆటోలు నడపవద్దని ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై కె. సతీష్ తోపాటు హనుమకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీకి ఆర్టీసీ కార్మికుల రక్తదానం ప్రారంభించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు

*జనవరి 8, ప్రభాతవార్త బాలసముద్రం :*

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 కార్యక్రమాలలో భాగంగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఆదేశానుసారం రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) మాధవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఈవీ శ్రీనివాసరావు డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్ , వరంగల్1 మరియు హనుమకొండ డిపో మేనేజర్లు వంగల మోహన్ రావు మరియు ధరం సింగ్ పాల్గొన్నారు. "రక్తదానం ప్రాణదానంతో సమానం" అనే ఉద్దేశంతో టి జి ఎస్ ఆర్ టి సి ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని అవసరమైన రోగులకు అందజేయడం ద్వారా సమాజానికి దోహదపడాలని ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ కేశ రాజు భాను కిరణ్ సిబ్బందిని అభినందించారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా టీజీఎస్ ఆర్టిసి తమ సామాజిక బాధ్యతను మరొక్కసారి చాటుకుంది. ఈ సహకారానికి అన్ని విభాగాల ఉద్యోగులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, మరియు ఇతర ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్ కీర్తి లతోపాటు వరంగల్ 1 అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ హనుమకొండ ఎం ఎఫ్ చంద్రశేఖర్ ఆర్ ఎం ఆఫీస్ సెక్యూరిటీ ఎస్సై నయీమ్ రీజియన్ లోని అన్ని డిపోల నుండి 70 మంది కార్మికులు రక్త దానం చేయడం జరిగింది.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ

*రాజేందర్ రెడ్డి రాయపర్తి ప్రభాతవార్త జనవరి 8*

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య



నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో వార్తాపత్రికను ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ వార్త పత్రిక ప్రింట్ మీడియాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల యొక్క అవసరాన్ని ప్రభుత్వానికి గుర్తు చేయాలి అని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు అందజేసే విధంగా పత్రికా రంగం పనిచేస్తుందని వారు కొనియాడినారు వార్తాపత్రిక ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని వారుఅభినందించారు. ఇట్టి కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు,లబ్ద మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, జగన్నాథ్ పల్లి అశోక్, వార్త రిపోర్టర్ సోడెపు

## పిచ్చికుక్కల భయంతో ఇటికాలపల్లి గ్రామస్తులు

*బచ్చన్నపేట, జనవరి 8 ప్రభాతవార్త :*

ఇటికాలపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పిచ్చి కుక్కలు ముగ్గురిపై దాడి చేయగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామంలో ప్రతివీధిలో గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటున్నాయి. రోడ్డుమీద



వెళ్లుతుంటే కుక్కలు వెంటపడడం, ద్విచక్రవాహనాల వెంటపడడంతో వాహనాల మీద నుంచి కింద పడడం జరుగుతుంది. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది. సమస్య పరిష్కారంఅయ్యే వరకు పిల్లలు ఒక్కరిని రోడ్డు మీదకు పంపించాలంటేనే భయంగా ఉందని, పాఠశాలలకు పంపే క్రమంలో తల్లిదండ్రులు కూడా వారి వెంట వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు చొరవ తీసుకొని పిచ్చి కుక్కల సమస్యను పరిష్కారించగలరని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డుప్రమాదాల నివారణకై పోలీసుల ప్రత్యేక దృష్టి

### -విన్నూత రీతిలో వాహనదారులకు పూలపంపిణీ

*రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :*

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారుల ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాదాల నివారణకోసం పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారులలో రఘునాథపల్లి మండలకేంద్రంలో వాహనాలను నిలిపి విన్నూత్న రీతిలో వాహనదారులకు పూలను అందజేశారు. అనంతరం సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి నేపథ్యంలో పోలీసులు స్థానిక సెంట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలో పిల్లలకు సైబర్‌క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల సైబర్‌క్రైమ్ పెరిగిపోవడంవల్ల అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రతిఒక్కరూ హెల్మెట్లు వాడాలని, ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన కోరారు. మద్యంతాగి వాహనం నడిపిస్తే ఇకపై జైలుశిక్ష తప్పదని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువత నడవడికపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### సైబర్‌క్రైం పట్ల విద్యార్థులకు అవగాహన - ఎస్ఐ జి.శ్రీదేవి

*తరిగొప్పుల, జనవరి 8 ప్రభాతవార్త :*

యువత నడవడికపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తరిగొప్పుల ఎస్ఐ జి.శ్రీదేవి సూచించారు. తరిగొప్పులలోని జెఎల్ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులు, ప్రజలలో సైబర్ నేరాల గూర్చి చైతన్యం తీసుకురావడానికి



తరిగొప్పుల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు ఆన్లైన్ డిజిటల్ అరెస్ట్, కేవైసీపరంగా జరిగే అక్రమాలను, సైబర్‌నేరస్తులు ఎలా పాల్పడతారని విషయాన్ని విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు చూపించి, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో ఏవిధంగా ప్రసారం అవుతాయనే దానిపై వారికి వివరించారు. యువత చెడుమార్గంలో పోకుండా, మత్తుకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేరాలు జరిగినప్పుడు 100కు ఫోన్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సింధు ప్రశాంతి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది బాలాజీ, కనకరాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*చిల్పూర్, జనవరి 8 ప్రభాతవార్త :*

సైబర్ నేరాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మల్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ అవగాహనా



కల్పించారు. బుధవారం జడ్పీ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సైబర్‌నేరాలపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ మొబైల్స్‌కు కొత్త నెంబర్ నుండి కాల్స్ కాని మెసేజ్ వచ్చినప్పుడు రిప్లై చేయవద్దని పేర్కొన్నారు. అకౌంట్ నుంచి డబ్బులు కట్ ఐతే వెంటనే 1930 నంబర్‌కు కాల్‌చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు మత్తుపదార్థాలు ధూమపానం, డ్రగ్స్, గుట్కాపాన్‌లకు దూరంగా ఉండలని పేర్కొన్నారు. మత్తుపదార్థాలను ఎవరైనా విక్రయించినా వారి సమాచారం పోలీసులకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం శాగా శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

*రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :*

బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చెవ్వరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డిసభలో చేసిన బీసీ డిక్లరేషన్ హామీని అమలుపరుచాలని రఘునాథపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పుడు బీసీలకు ఉన్న 23రిజర్వేషన్‌ను 42పెంచాలి బీసీ సాధికారత కోసం బడ్జెట్‌లో 20వేలకోట్లు బీసీలకు కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొళ్ళ అఖిల్, మండల అధ్యక్షులు బొళ్ళ రాజ్‌కుమార్, కిసాన్ మోర్చా మండలఅధ్యక్షులు తోట మహేష్, కర్ణాకర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండల విస్తృత స్థాయి సమావేశం

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 8*


రాయపర్తి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి యొక్క ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ఇషా నిర్దేశం చేసినారు అలాగే కార్యకర్తల యొక్క కష్టాలు వారి యొక్క పరిస్థితుల గురించితెలుసుకొని,అదేవిధంగా వారి వద్ద నుంచి విలువైన సూచనలుపార్టీకిస్థానిక సంస్థలో నిలబడి నాయకులకి ఎంతో అవసరమని, ప్రతి ఒక్క విలేజ్ నుంచివారి యొక్క అమూల్యమైన సూచనలుతెలుసుకొనితదనగుణంగాఝాన్సీ రవీందర్ రెడ్డి గారు రాయపర్తి మండలంలో అన్ని సర్పంచి సీట్లు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకోవాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు విస్తృతస్థాయి సమావేశంలో భాగంగా ఆదేశించినారు.



## కొన్నెను మండలంగా ఏర్పాటు చేయాలి

*బచ్చన్నపేట, జనవరి 8 (ప్రభాతవార్త) :*

కొన్నెను మండలంచేయాలని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసారు. 26గ్రామాలతో అతిపెద్ద మండలంగా ఉన్న బచ్చన్నపేట. కొన్నే చుట్టూ పక్కల 10గ్రామాలతో కొత్త



మండలం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సానుకూలంగా స్పందించిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొత్త మండలం ప్రతిపాదన జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టి తీసుకువెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో కొన్నే తాజా మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, సల్వాపూర్ మాజీ సర్పంచ్ బండకింది హరిబాబు గౌడ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, కొన్నే మాజీ ఎంపీటీసీ అంబాలా ఆగయ్య, మాజీ సర్పంచ్ చెవిటి ఆనందం, కొన్నే కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు, సల్వాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు బడేకోల్ శ్రీనివాసరెడ్డి, పిట్టల ఇస్తారీ నాచగోని చంద్రం, యాదవరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పల్లా ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

### - కాంగ్రెస్ జిల్లానాయకులు అర్జుల సుధాకర్‌రెడ్డి

*తరిగొప్పుల, జనవరి 8 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న నిధులను తమ టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ప్రజలను మభ్యపెట్టడం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తగదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు అర్జుల సుధాకర్‌రెడ్డి, మండలయూత్



నాయకుడు దామెర మైఖేల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని, అభివృద్ధి అంతా తామే చేసినట్టుగా చూపిస్తూ, ప్రోటోకాల్ పాటించకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి లేకుండా మండలకేంద్రంలో పైపులైన్ పనులు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకారంతో పెద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో దామెర థామస్, ప్రసాద్, డానియల్, బంటి, తలకొక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఎన్ఎఫ్‌హెచ్‌సి సాయం

*కేసముద్రం, జనవరి 8, (ప్రభాతవార్త*

మండలంలోని సప్పిడిగుట్టతండాకు చెందిన పేద విద్యార్థిని సపావత్ రేణుకకు ఉన్నత చదువుల నిమిత్తం ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత దారావత్ మోతీలాల్ సహకారంతో ఆర్థికసాయమందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి మోహన్ తెలిపారు. ప్రస్తుతం రేణుక జిల్లెల్లలోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ బిఎస్‌సి మూడవ సంవత్సరం చదువుతున్నదన్నారు. రోజువారీ కూలీతో జీవనం గడుపుతున్న రేణుక తల్లిదండ్రులు ఆమె చదువుల భారం మోయలేని పరిస్థితిలో ఎన్ఎఫ్‌హెచ్‌సి విద్యా విజ్ఞాన్ సేవలో భాగంగా ఆమెకు ఆర్థికసాయమందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్త కావాలనుకున్న రేణుక కలను సాకారం చేసేందుకు తమ సంస్థ సహకరిస్తున్నదన్నారు. ఇప్పటి వరకు రెండేళ్లుగా ఎన్ఆర్ఐ ధారావత్ మోతీలాల్ రూ.31500లు సాయంగా అందించారని, సంస్థ నుండి కొంత కలుపుకొని మొత్తం రేణుకకు రూ.60వేలు అందించడం జరగిందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు సహకరించడమే తమ సంస్థ లక్ష్యమని మోహన్ తెలిపారు.

## అల్పాహారం కొరకు ఆర్థికసాయం

*గూడూరు, జనవరి 8, (ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ప్రతి నిత్యం అల్పాహారం అందించేందుకు అదే గ్రామానికి చెందిన పోలీస్‌శాఖలో సిఐగా విధులు నిర్వహిస్తున్న వసంతనాయక్ ఆర్థికసాయం అందజేసినట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఎస్ఎస్‌సి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న క్రమంలో వారికి ఒకపూట అల్పాహారం అందించే నిమిత్తం తన వంతు సాయం చేస్తున్న సిఐ వసంత్‌నాయక్‌కు ఉపాధ్యాయబృందం కృతజ్ఞతలు ప్రకటిస్తున్నట్లు ఉపాధ్యాయుడు రఘువీర్ తెలిపారు.

## రేపు ప్రత్యేక వైద్య శిబిరం

*ఖానాపురం, జనవరి 8, (ప్రభాతవార్త*

ఖానాపురం మండల కేంద్రంలోని గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చి ఆవరణంలో మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం(10-01-2025) రోజున నిర్వహించనున్నట్లు ఫాస్టర్ వై.మిల్లన్ కోరారు. ఖానాపురం పరిసర ప్రాంతాల ప్రజలందరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, 2డీకో, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, జనవరి 8, (ప్రభాతవార్త*




మండలంలోని మల్లిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుక్కముడి సదానందం కుమారుడు రమణకుమార్ అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం పార్థీవ దేహానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు కుంట రాజ్‌కుమార్, కొత్తకొండ రవివర్మ, ద్యాగం శివాజీ, కుక్కముడి కవిత, బండారి ప్రకాష్, ఇజ్జగిరి నరేష్, పొన్నాల రాజిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రాదారపు వనయ్య, కట్టయ్య, బుచ్చిరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మల్లిపల్లి గ్రామంలో కుక్కముడి రమణకుమార్ అనారోగ్యంతో మృతిచెందారు. పార్థీవ దేహానికి నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ యూత్ కన్వీనర్ ఎస్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ పార్థీవ దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో సింగతి కార్తిక్, యుగేందర్, పెండ్లి రవి, అశోక్, రమేష్, సతీష్, సందీప్, శ్రీను, త్యాగరాజు, దయాకర్, శివాజీ, రవి, విల్సన్, రమేష్, పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### ...డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

**చింతపల్లి,జనవరి8,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని నల్లగొండ డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంతోపాటు సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సమయ పాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం రికార్డులను పరిశీలించారు.వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కేస రవి, పిహెచ్‌సి వైద్యాధికారులు డా.శ్రీదేవి, డా.ఇక్బాల్,వైద్య సిబ్బంది ఉన్నారు.



## బీజేపీ గూండాల ఆగడాలను అరికట్టాలని

తాడ్వాయి పోలీస్ స్టేషన్ పిర్యాదు ,
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ గారిపై
అవమానకర వ్యాఖ్యలు ,
బీజేపీ నాయకులు రమేష్ బిటోరి పైచర్యలు ,
మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.



**తాడ్వాయి ప్రభాతవార్త (08జనవరి)** బీజేపీ నాయకులు అందరూ కూడా హైందవ మత వ్యతిరేకులు.,సాటి మహిళను గౌరవించని బీజేపీ నాయకులు హైందవ మతస్తులు అవుతారా... మహిళలను దేవతల పూజించే హైందవ మతంలో బీజేపీ నాయకులు వచ్చి హైందవ మతాన్ని చెడగొడుతున్నారు. ప్రియాంక గాంధీ గారిపై అగౌరవ వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడిని సీతక్క గారు ఖండిస్తే, ములుగు జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు గూండాల్ల ప్రవర్తిస్తున్నారు. వెంటనే బీజేపీ గూండాలను అదుపులోకి తీసుకుని చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడ్వాయి మండల పోలీస్ స్టేషన్ యందు వినతి పత్రాన్ని అందజేశారు పోలీసులు వెంటనే దుండగులను అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.బుధవారం అనగా ఈరోజున తాడ్వాయి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర గారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ గారు విచ్చేసి మహిళను దేవతల పూజించే మన దేశంలో హిందూ మతం పేరు చెప్పుకుంటూ మహిళను అగౌరవ పరిచే వ్యాఖ్యలు చేసే బీజేపీ నాయకులను వెంటనే బీజేపీ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని, అలాగే రాత్రికి రాత్రే సీతక్క గారి ఫ్లెక్సీలను చింపేస్తు రాక్షస ఆనందం పొందుతున్న బీజేపీ నాయకులను వెంటనే అదుపులోకి తీసుకొని చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడ్వాయి పోలీస్ స్టేషన్ యందు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా బొల్లు దేవేందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీ గారిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులు రమేష్ బిటోరి గారి వ్యాఖ్యలు యావత్తు మహిళా లోకానికి సిగ్గు చేటని అన్నారు. హైందవ మతం అంటేనే మహిళలను దేవతల పూజించే మతం అని, అలాంటి మతాన్ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి వస్తున్న బీజేపీ పార్టీ మహిళలను నీచంగా చూడడం దురదృష్టకరమని అన్నారు. నిజంగా బీజేపీ పార్టీ హిందూ మతానికి కట్టుబడి ఉంటే సాటి మహిళను అగౌరవ పరిచేలా అవమానకర వ్యాఖ్యలు చేసిన రమేష్ బిటోరి గారిని బీజేపీ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని, అందులో మనమందరం కూడా మహిళను దేవతల చూస్తూ, మన దేశాన్ని కూడా భారత మాత అని పిలుచుకుంటాం అని, అలాంటి మహిళపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గు చేటని, వెంటనే రమేష్ బిటోరి గారు యావత్తు మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అగ్రనేత ప్రియాంక గాంధీ గారిపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క గారు ఖండించగా, ములుగు జిల్లాలోని బీజేపీ గూండాలు సీతక్క గారి ఫ్లెక్సీలను చింపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని, వెంటనే సీతక్క గారి ఫ్లెక్సీలను చింపిన భాజాపా గూండాలను వెంటనే కనిపెట్టి చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాడ్వాయి మండల పోలీస్ స్టేషన్ యందు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే బీజేపీ నాయకుల ఆగడాలను అడ్డుకట్ట వేయాలని కోరారు. ఇప్పటికీ అయిన భారత దేశం అంటే పాశ్చాత్య దేశాల్లో కూడా చాలా గౌరవం ఉందని, మహిళను దేవతల పూజించే దేశం కాబట్టి వివిధ దేశాల్లో కూడా మన దేశ సంస్కృతిని అభిమానిస్తారని, అలాంటి మన దేశం యొక్క హైందవ మత గౌరవాలను ఇలాంటి బీజేపీ నాయకులు చెడగొడుతున్నారని అన్నారు. ఇప్పటికీ అయినా మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు రమేష్ బిటోరి గారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అరెం లచ్చుపటేల్, సహకార సంఘం అధ్యక్షులు పులి సంపత్, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. ముజాఫర్, మాజీ సహకార సంఘం అధ్యక్షులు పాక సాంబయ్య, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు రంగరబోయిన జగదీశ్, మాజీ ఎంపీటీసీ ఇర్ప వడ్ల నారాయణ, సీనియర్ నాయకులు బండారి చంద్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి, భూపతి జనార్ధన్, జాజ శివ, వంగరి సదానందం, కుంజ నారాయణ, పులి రవి, కల్తి రమేష్, యువజన నాయకులు కోరం నందు, ఇర్ప నర్సింగరావు తదితర నాయకులు పాల్గొన్నారు.